


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

రాష్ట్రంపై మిచౌంగ్ తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటుందనే సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి. తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. పక్కా ప్రణాళిక ద్వారా అన్నదాతలకు నష్టం జరగకుండా చూడాలి. గతంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం రైతులు తీవ్రంగా నష్టపోయినా... ప్రభుత్వం తగు రీతిలో స్పందించ లేదు. ధాన్యం కోనుగోలులో రకరకాల ఆంక్షలతో ఇప్పటికే రైతులు ఇబ్బంది పడుతున్నారు. సమస్య వెంటనే పరిష్కరించాలి - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## తుఫాన్ ముంచుకొస్తున్నా పట్టని జగన్‌రెడ్డి: గోరంట్ల

6

## ఏపీ ఓటర్ల జాబితాలో పలు అక్రమాలు

రాజ్యసభలో ప్రస్తావించిన కనకమేడల

3

## విశాఖకు కార్యాలయాల తరలింపు తగదు

హైకోర్టులో రాజధాని రైతుల పిటిషన్

4

## తెలంగాణ పగ్గాలు రేవంత్ చేతికి



సీఎల్పీ నేతగా ఖరారు చేసిన కాంగ్రెస్ అధిష్టానం

7న ప్రమాణస్వీకారం

అదే రోజున పూర్తిస్థాయి మంత్రివర్గం

5

# తీవ్ర తుఫాన్‌గా మిచౌంగ్

- రాష్ట్రంపై పెను ప్రభావం
- నేటి ఉదయం నిజాంపట్నం వద్ద తీరం దాటే అవకాశం
- నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ వద్ద 10వ నెంబర్ ప్రమాద హెచ్చరిక
- 9 జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం
- పంట నష్టంపై రైతుల్లో కలవరం
- తీరం దాటాక ఉత్తరాంధ్రలోనూ విస్తారంగా వర్షాలు

2



## తుఫాన్ సహాయక చర్యలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి: చంద్రబాబు

రైతులకు నష్టాన్ని నివారించేలా తక్షణ చర్యలు చేపట్టాలి

3



## బాధితులకు ఆసరాగా నిలవండి

- తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండండి..
- టీడీపీ నేతలు, కార్యకర్తలకు లోకేష్ పిలుపు

**యువగళం పాదయాత్రకు.. మూడు రోజులు బ్రేక్!**

3



# ఓట్ల అక్రమాలను తీవ్రంగా అడ్డుకోండి

### - ఇందుకు మిగిలిన సమయం 5 రోజులే!

- ఆన్‌లైన్ లో గంపగుత్తగా ఓట్ల తొలగింపు కోరరాదు
- కేసుల్లో వంద శాతం క్షేత్రస్థాయి పరిశీలన అవసరం
- ప్రతి ఓటు తొలగింపునకు కారణాలు నమోదు చేయాలి
- ఎన్నికల అధికారులు సుమోటోగా ఓట్లు తొలగించరాదు
- తప్పుడు సమాచారంతో ఓట్ల తొలగింపు కోరితే కేసులు పెట్టాలి



రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకత పెల్లుబుకుతున్న నేపథ్యంలో అక్రమ మార్గాల ద్వారా అధికారాన్ని నిలుపుకోవాలన్న దురాశతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పెద్ద ఎత్తున ఓట్ల అక్రమాలకు దిగజారారు. ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టినప్పటి నుంచి ప్రతిపక్షాల ఓట్లను భారీ ఎత్తున తొలగించటం, దొంగ ఓట్ల నమోదుకు తెరతీసి నిరాటంకంగా రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ ఆ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

ఒకే ఇంటిలో పదులు, వందల్లో దొంగ ఓట్లను ఫారమ్ –6 ద్వారా జాబితాలో చేర్చటం, అసలు ఇంటిపేరు లేకుండానే అదే స్థాయిలో ఓటర్ల నమోదు జరగటం, ప్రతిపక్షాల మద్దతుదారులన్న అనుమానంతో అర్హులైన ఓటర్లను గంపగుత్తగా ఫారమ్ 7 ద్వారా తొలగించటం, జీవించివున్న వారిని మరణించినట్లు చూపి వారి ఓట్లను తొలగించటం, వేరే ప్రాంతాలకు వెళ్లారంటూ జాబితా నుంచి ఓటర్ల పేర్లు తొలగించటం, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను వివిధ పోలింగ్ బూత్‌లకు కేటాయించటానికి సంబంధించి పుంఖాను పుంఖాలుగా ప్రతిరోజు వార్తలొస్తున్నాయి.

- మిగతా 4లో..

# తీవ్ర తుఫాన్‌గా మిచౌంగ్!

- రాష్ట్రంపై పెను ప్రభావం
- నేటి ఉదయం నిజాంపట్నం వద్ద తీరం దాటే అవకాశం
- 9 జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం
- పంట నష్టంపై రైతుల్లో కలవరం
- తీరం దాటాక ఉత్తరాంధ్రలోనూ విస్తారంగా వర్షాలు

అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా బలపడిన మిచౌంగ్ ప్రస్తుతం కోస్తాంధ్ర తీరానికి ఆనుకొని కదులుతోంది. మంగళవారం ఉదయం మచిలీపట్నం- బాపట్ల మధ్య నిజాంపట్నానికి సమీపంలో తీరం దాటనుంది. తీరాన్ని దాటే సమయంలో 110 కి.మీ. వేగంతో భారీ ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ (ఐఎండీ) పేర్కొంది. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ వద్ద 10వ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఎగురవేశారు. దీంతో స్థానికుల్లో తీవ్రస్థాయిలో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

తుఫాన్ తీరం దాటేంత వరకూ కోస్తాంధ్ర తీరప్రాంతానికి సమాంతరంగా సముద్రంలో కదలనుంది. ఈ తుఫాన్ గంటకు 10 కి.మీ. వేగంతో తుపాను కదులుతోంది. తీవ్ర తుఫాన్ ప్రభావంతో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు పడనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే మిచౌంగ్ ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షంతో ఆయా ప్రాంతాల్లో చలి ప్రభావం పెరిగింది. బాపట్ల సహా పలు తీరప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. తుఫాన్ తీవ్రత దృష్ట్యా జిల్లాల్లో అధికారులకు సెలవులను రద్దు చేశారు.

### తీరాన్ని దాటిన తరువాత..

సోమవారం సాయంత్రానికి చెన్నైకి 80 కి.మీ.. నెల్లూరుకు 120 కి.మీ.. మచిలీపట్నం, బాపట్ల తీరాలకు 300కి.మీ. దూరంలో మిచౌంగ్ కేంద్రీకృతమైంది. నిజాంపట్నం వద్ద తీరాన్ని దాటిన తర్వాత తీవ్ర తుఫాన్ నుంచి తుఫాన్‌గా బలహీనపడే అవకాశం ఉంది. తీరాన్ని దాటిన అనంతరం తెనాలి, విజయవాడ మీదుగా కదలనుంది... మంగళవారం అర్ధరాత్రికి మరింత బలహీనపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయి. తీవ్ర తుఫాన్ కోస్తాంధ్ర తీరానికి అత్యంత చేరువగా రావటంతో రాయలసీమ. కోస్తాంధ్ర జిల్లాల్లో పెను ప్రభావం చూపుతోంది. భారీ వర్షాలు, గాలులతో రాయలసీమ, కోస్తాంధ్ర జిల్లాలు వణికిపోతున్నాయి.

### తీరప్రాంతాల్లో అలజడి

తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని సూళ్లూరుపేట, ఒంగోలు, కొవ్వూరు, చీరాల, మచిలీపట్నం, అవనిగడ్డ, రేపల్లె మండలాల్లోని లోతట్టు ప్రాంతాలకు సముద్రపు నీరు చొచ్చుకువచ్చే అవకాశం ఉంది. తుఫాన్ కారణంగా బాపట్ల మండలం సూర్యలంక అడవి పల్లెపాలెం తీరంలో సముద్రం కల్లోలుగా మారింది. సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మరోవైపు కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. దీంతో ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలు కోతకు గురవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉప్పాడ, కాకినాడ బీచ్ రోడ్డు మీదుగా రాకపోకలు నిలిపివేశారు.

### పలు జిల్లాలో స్కూళ్లకు సెలవు

మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో పలు జిల్లాల్లో పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. తీరప్రాంత జిల్లాల్లో పాఠశాలలకు కలెక్టర్లు సెలవు ప్రకటించారు. తీరప్రాంతంలోని అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుఫాన్ ప్రభావంతో విశాఖ, ఉభయ గోదావరి జిల్లాలు, బాపట్ల, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కృష్ణా జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో పలు విమానాలు సైతం రద్దయ్యాయి.

### సీఎం సమీక్ష

తీవ్ర తుఫాన్ నేపథ్యంలో తుపాను ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక చర్యలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఎస్పీలు, కలెక్టర్లకు ఇది ఒక సవాలు లాంటిదని,



ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర పనుల కోసం జిల్లాకు రూ.2 కోట్లు విడుదల చేయాలని కలెక్టర్లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.

### రైతులకు అండగా నిలబడాలి

రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అండగా నిలబడాలని అధికారులకు జగన్ సూచించారు. పంట కోయని చోట్ల అలాగే ఉంచేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే కోసినట్లయితే ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆదివారం ఒక్కరోజే 97 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇప్పటి వరకు 6.5 లక్షల టన్నుల ధాన్యాన్ని భద్రపరిచామని అధికారులు సీఎంకి వివరించారు. వర్షాలకు ఇళ్లు, గుడిసెలు దెబ్బతింటే రూ.10 వేలు ఆర్థిక సాయం అందించాలని సీఎం ఆదేశించారు. తుఫాన్ తగ్గిన తర్వాత పంట నష్టం అంచనాలు రూపొందించి పరిహారం ఇవ్వాలని సూచించారు..

సహాయ శిబిరాల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా బాధితులకు సదుపాయాలు కల్పించాలని, శిబిరాలకు వచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి, కుటుంబానికికైతే రూ.2,500 చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు బియ్యం సహా కూరగాయలు, సరకులు అందించాలని అధికారులకు జగన్ దిశానిర్దేశం చేశారు.

# భారీ వర్షాలు.. స్తంభించిన జనజీవనం

## తిరుపతికి పలు విమానాలు, రైళ్లు రద్దు



తిరుమలలో..



నెల్లూరులో..

అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా బలపడిన మిచౌంగ్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలో భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాపై తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. ఆదివారం నుంచి జిల్లా అంతటా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీరం వెంబడిఉన్న మండలాలపై తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంది. వచ్చే 48 గంటల వరకు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. భారీ వర్షాల కారణంగా సోమవారం జిల్లాలో స్కూళ్లుకు సెలవు ప్రకటించారు. తిరుపతి జిల్లాలో అత్యధికంగా బి.ఎన్ కండ్రిగ మండలంలో 156.8 మిల్లీమీటర్లు, వరదయ్యపాలెం మండలంలో 129.2 మి.మీ, శ్రీకాళహస్తిలో 124.0 మి.మీ, తొట్టంబేడులో 123.0 మి.మీ వర్షపాతం నమోదైంది. వర్షం ప్రభావంతో జనజీవనం స్తంభించింది. వరదయ్యపాలెం మండలంలో ఎడతెరిపి లేని వర్షాలు పడుతున్నాయి. సీఎల్ఎన్‌పల్లి వద్ద పాముల కాలువ. కాదూరు వద్ద సున్నపు కాలువ, పొందూరు వద్ద రాళ్లవాగు పొంగి పొర్లుతున్నాయి. వరద ఉధృతికి ఎక్కడికక్కడ రాకపోకలు స్తంభించాయి. చెరువులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. వరదయ్యపాలెం చెరువుకు గండి పడే ప్రమాదం ఉండటంతో అధికారులు రక్షణ చర్యలు చేపడుతున్నారు. శ్రీకాళహస్తి సమీపంలోని స్వర్ణముఖి అనకట్ట వద్ద ప్రమాదకర స్థాయిలో నీటి ప్రవాహం కొనసాగుతుంది. వర్షాల కారణంగా నదీ ప్రవాహం మరింత పెరగనుంది. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని లంక మిట్టవ ప్రాంతానికి ముంపు ప్రమాదం పొంచి ఉంది. దీంతో అవసరమైన వారిని ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

మరోవైపు నెల్లూరు జిల్లాలోనూ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో 25.4 సెం.మీ వర్షపాతం, నాయుడు పేటలో 24 సెం.మీ, నెల్లూరు గాంధీనగర్లో 22 సెం.మీ., కట్టువపల్లెలో 21 సెం.మీ., వెంకటాచలంలో 19.7 సెం.మీ., చిట్టేడులో 19 సెం.మీ. వర్షపాతం నమోదైంది. విశాఖ. గోదావరి జిల్లాలు, బాపట్ల, కృష్ణా జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురు గాలులతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. వరదనీటిలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.

### పలు విమానాలు రద్దు..

తుఫాన్ ముప్పు కారణంగా తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి పలు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఇండిగో, స్పైస్ జెట్ ఎయిర్వేస్ సంస్థలు తమ విమానాలను రద్దు చేశాయి. హైదరాబాద్ నుంచి తిరుపతి రావాల్సిన ఇండిగో విమానం తిరుపతి విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యే అవకాశం లేకపోవటంతో తిరిగి హైదరాబాద్ కు మళ్లించారు. హైదరాబాద్ నుంచి తిరుపతికి రావాల్సిన స్పైస్ జెట్ విమానాన్ని ఏవియేషన్ అధికారులు బెంగళూరు విమానాశ్రయానికి మళ్లించారు. తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లవలసిన ఇండిగో విమానం రద్దయింది. తిరుపతి నుంచి వయా విజయవాడ మీదుగా విశాఖ వెళ్లాల్సిన ఇండిగో విమానం రద్దయింది. విశాఖ నుంచి తిరుపతికి రావాల్సిన ఇండిగో విమానాన్ని ఇండిగో సంస్థ రద్దు చేసింది. మొత్తం నాలుగు ఇండిగో విమాన సర్వీసులు, ఒక స్పైస్ జెట్ విమానం రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తిరుమల లోనూ తుపాను ప్రభావం ఉంది. ఇప్పటికే కురుస్తున్న భారీ వర్షాలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చలితో భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారు.

### పలు రైళ్లు రద్దు..

తుఫాన్ దృష్ట్యా తిరుపతి నుంచి వెళ్లాల్సిన పలు రైళ్లు రద్దయ్యాయి. రైలు ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. విజయవాడ, బెంగళూరు, హైదరాబాద్ ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడుపుతున్నారు.

### నెల్లూరు-తమిళనాడు మధ్య రాకపోకలు బంద్

సూళ్లూరుపేట టోల్ ప్లాజా హైవే సమీపంలో జాతీయ రహదారిపై కాళంగి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నెల్లూరు-తమిళనాడు మధ్య రాకపోకలు నిలిపివేశారు. మంగళవారం ఉదయం వరకు ఈ రహదారిపైకి రావొద్దని పోలీసులు హెచ్చరించారు. వచ్చిన వాహనాలను పోలీసులు తిరిగి వెనక్కి పంపుతున్నారు.

### తుపాను ప్రభావిత జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు

1. నెల్లూరు- హరికిరణ్
2. తిరుపతి- జె.శ్యామలరావు
3. ప్రకాశం- ప్రద్యుమ్న
4. బాపట్ల- కాటమనేని భాస్కర్
5. పశ్చిమ గోదావరి- కన్నబాబు
6. తూర్పు గోదావరి- వివేక్ యాదవ్
7. అంబేద్కర్ కోనసీమ- జయలక్ష్మి
8. కాకినాడ- యువరాజ్

# తుఫాన్ సహాయక చర్యలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి: చంద్రబాబు

## రైతులకు నష్టాన్ని నివారించేలా తక్షణ చర్యలు చేపట్టాలి

అమరావతి: రాష్ట్రంపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందనే సమాచారం ఆందోళన కలిగిస్తోందని, ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూచించారు. తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని....ఈ నేపథ్యంలో పక్కా ప్రణాళిక ద్వారా అన్నదాతలకు నష్టం జరగకుండా చూడాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం రైతులు తీవ్రంగా నష్టపోయినా...ప్రభుత్వం తగు రీతిలో స్పందించ లేదన్నారు. ధాన్యం కొనుగోలులో రకరకాల ఆంక్షలతో ఇప్పటికే రైతులు ఇబ్బంది పడుతున్నారని...సమస్య వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ ముంచుకురావటం అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. ధాన్యం కొనుగోలులో ఆంక్షలు తొలగించాలన్నారు. తుపాను బాధిత ప్రజల కోసం షెల్టర్లు,



అవసరమైన ఆహారం అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

**పార్టీ కార్యకర్తలు బాధిత వర్గాలకు అండగా ఉండాలి**

తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నేతలు తుఫాన్ బాధితులకు అండగా నిలవాలని చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. పలు జిల్లాలపై తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది, బాధిత వర్గాలకు అండగా ఉండాలని, చేతనైన సాయం చేయాలని చంద్రబాబు నాయుడు పార్టీ నేతలు, కార్యకర్తలను కోరారు.

**మల్లన్న దర్శనం వాయిదా**

తుఫాన్ నేపథ్యంలో మంగళవారం శ్రీశైలం మల్లన్న దర్శనాన్ని చంద్రబాబు నాయుడు వాయిదా వేసుకున్నారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉండడంతో శ్రీశైలం పర్యటనను చంద్రబాబు వాయిదా వేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం మంగళవారం ఆయన శ్రీశైలం మల్లన్నను దర్శించుకోవాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా సిద్ధమయ్యాయి. అయితే తుఫాన్ ప్రభావం తగ్గిన తర్వాత శ్రీశైలం మల్లన్న దర్శించుకోవాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు.



# బాధితులకు ఆసరాగా నిలవండి

**- తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండండి..**

**- టీడీపీ నేతలు, కార్యకర్తలకు లోకేష్ పిలుపు**

అమరావతి: రాష్ట్రానికి మిచౌంగ్ తుఫాన్ ముప్పు పొంచి ఉందని విపత్తుల సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మిచౌంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా యువగళం పాదయాత్రకి విరామం ప్రకటించానని తెలిపారు. విపత్తుల సంస్థ జారీ చేసే హెచ్చరికలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సురక్షిత ప్రదేశాలలో ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావొద్దని కోరారు. అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడేలా మొబైల్ ఫోన్లలో ఛార్జింగ్ ఉంచుకోవాలని, శిథిల భవనాలలో అస్సలు ఉండొద్దని హెచ్చరించారు. టీడీపీ కేడర్ స్వచ్ఛందంగా తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## యువగళం పాదయాత్రకు.. మూడు రోజులు బ్రేక్!

మిచౌంగ్ తుఫాన్ తీవ్ర తుఫాన్ నేపథ్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు బ్రేక్ పడింది. తుఫాన్ కారణంగా రెడ్ అలర్ట్ ఇచ్చినందున పాదయాత్రకు 3 రోజుల విరామం ప్రకటించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి తీరంలో పొన్నాడ శీలంవారిపాకల వద్ద యువగళం పాదయాత్రకు విరామం ఇచ్చారు. తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా పాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు.

తుఫాన్ ప్రభావం తగ్గాక ఈనెల 7న మళ్లీ శీలంవారి పాకల నుంచి యువగళం ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు.

**తెలంగాణ డీజీపీని సస్పెండ్ చేశారు..**

# ఇక్కడి పోలీసు అధికారులపై చర్యలు ఎప్పుడు: వర్ల రామయ్య

అమరావతి: తెలంగాణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైన కాసేపటికే డీజీపీ అంజనీ కుమార్ ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారంటూ తెలంగాణ డీజీపీని ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసింది. దీనిపై టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య స్పందిస్తూ... అత్యుత్సాహంతో రేవంత్ ను



కలిసిన తెలంగాణ డీజీపీని సస్పెండ్ చేశారు.. మా రాష్ట్రంలో చాలా మంది పోలీసు అధికారులు బరి దాటి... ముఖ్యమంత్రి దగ్గర 'నీ బాంచెన్ దొరా' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, అమాయకులను హింసిస్తున్నారని మండిపడ్డారు. వీరిపై చర్యలను ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నించారు.

## ఏపీ ఓటర్ల జాబితాలో పలు అక్రమాలు

**- రాజ్యజభలో ప్రస్తావించిన కనకమేడల -**

ఏపీలో ఓటర్ల జాబితాలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని టీడీపీ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్ సోమవారం రాజ్యసభ దృష్టికి తీసువచ్చారు. రాష్ట్రంలో అధికార వైసీపీ నాయకులే ఓటర్ల జాబితాలను తప్పుల తడకగా మార్చేస్తున్నారన్నారు. కొందరు కిందిస్థాయి అధికారులు కూడా ఈ అక్రమాలకు సహకరిస్తున్నారన్నారు. ఈ మేరకు కనకమేడల వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు.





# చెన్నై అతలాకుతలం

**●నగరం జలమయం ● ఐదుగురి మృతి**

**●వరద నీటిలో కొట్టుకుపోయిన కార్లు**

**●పలు విమానాలు, రైళ్లు రద్దు**

చెన్నై: మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో తమిళనాడులో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ ప్రభావంతో చెన్నైలో ఇప్పటివరకు కనీసం ఐదుగురు మృతిచెందారు. ఇంటిగోడ కూలి ఇద్దరు చనిపోగా, చెట్లుకూలి ఇద్దరు, వరద నీటిలో కొట్టుకుపోయి ఒకరు మృతిచెందారు. సోమవారం తెల్లవారు జాము నుంచి చెన్నైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలో భారీ వర్షాలు కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారిపోయాయి. చెన్నై ఎయిర్ పోర్టు రన్ వేపైకి భారీగా వరద నీరు చేరడంతో విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు 16 విమానాలను రద్దు చేశారు. సోమవారం అర్ధరాత్రి వరకు విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ పోర్టులో భారీగా వర్షపు నీరు చేరింది. తమిళనాడులో వర్ష బీభత్సానికి వరదనీటిలో కార్లు కొట్టుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సోమవారం తెల్లవారుజాము నుంచి చెన్నైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నగరంలోని 14 రైల్వే సబ్‌వేలోకి నీరు చేరడంతో వాటిని మూసివేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం నగరం, చుట్టుపక్కల జిల్లాల్లో మరో 24 గంటలపాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ఇప్పటికే చెన్నైలో మోహరించారు. తాంబరం ప్రాంతంలో ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు.. నీటిలో చిక్కుకొన్న 15 మందిని కాపాడాయి. బాసిన్ బ్రిడ్జ్, వ్యాసర్పాడి మధ్యలోని బ్రిడ్జ్ నెం:14ను మూసివేసినట్లు ప్రకటించారు. ఈ ప్రాంతంలో చాలా ప్రదేశాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల కారణంగా చెన్నైలోని పాఠశాలలు మూసివేశారు. నగరంలోని కోర్టులకు సెలవు ఇచ్చినట్లు మద్రాస్ హైకోర్టు ప్రకటించింది. వీలైనంత వరకు ప్రజలు ఇళ్లలోనే ఉండాలని అధికారులు కోరారు. పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను సోమవారం రద్దు చేశారు. దీంతోపాటు సబర్బన్ రైళ్లను కూడా రద్దు చేశారు. నగరంలోని పలు పల్లపు ప్రాంతాల్లోకి నీరు చేరడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. వలసరవాక్కంలో 154 ఎంఎం, నుంగంబాక్కంలో 101 ఎంఎం, చోలింగనల్లూరులో 125 ఎంఎం, కోడంబాక్కంలో 123 ఎంఎం, మీనంబాక్కం 108 ఎంఎం వర్షపాతం నమోదైంది. కాంచీపురం, చెంగల్పట్టు, తిరువల్లూరు జిల్లాలో కూడా భారీ వర్షాలు పడుతున్నాయి. చెన్నైలోని కాంతూరు ప్రాంతంలో కొత్తగా నిర్మించిన ఓ గోడ కూలి ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఈస్ట్ కోస్టల్ రోడ్డులో సోమవారం ఉదయం చోటు చేసుకొంది. కిల్పాకు మెడికల్ కాలేజీలోని ఓ వార్డు ఓపీ విభాగంలోకి వరద చేరింది. దీంతో ఈ విభాగాన్ని మొదటి ఫ్లోరుకు తరలించారు. చెన్నైలోనీ ఎంటీసీ సంస్థ మొత్తం 2,800 బస్సుల్లో కేవలం 600 మాత్రమే తిప్పుతోంది. చాలా మంది సిబ్బంది విధులకు హాజరుకాలేదని అధికారులు వెల్లడించారు. దీంతో ప్రైవేటు వాహనాల్లో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. కోయంబత్తూరు- చెన్నై మధ్యలో రెండు విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఇండిగో ప్రకటించింది. చాలా విమానాలను చెన్నై ఎయిర్ పోర్టు నుంచి బెంగళూరులోని కెంపెగౌడ విమానాశ్రయానికి మళ్లించారు. ఇప్పటి వరకు దాదాపు 11 విమానాలను దారి మళ్లించినట్లు సమాచారం.







# ఓట్ల అక్రమాలను తీవ్రంగా అడ్డుకోండి

## ఇందుకు మిగిలిన సమయం 5 రోజులే!

- ఆన్‌లైన్ లో గంపగుత్తగా ఓట్ల తొలగింపు కోరరాదు
- అట్టి కేసుల్లో వంద శాతం క్షేత్రస్థాయి పరిశీలన అవసరం
- ప్రతి ఓటు తొలగింపునకు కారణాలు నమోదు చేయాలి
- ఎన్నికల అధికారులు సుమోటోగా ఓట్లు తొలగించరాదు
- తప్పుడు సమాచారంతో ఓట్ల తొలగింపు కోరితే కేసులు పెట్టాలి



విధానాలను జిల్లా కలెక్టర్ నుండి బీఎల్ఓ వరకు మొత్తం ఎన్నికల యంత్రాంగం తూ.చ తప్పకుండా పాటించాలి.

మొదటి పేజీ తరువాయి..

జగన్ రెడ్డి ప్రాయోజిత ఓట్ల అక్రమాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తోంది. ఓట్ల జాబితా సవరణలో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెల్లడించిన ముసాయిదా జాబితాలో చోటు చేసుకున్న లక్షలాది అక్రమాలను తెదేపా ఆయన దృష్టికి తీసుకొచ్చింది. దీంతో పలువురు అధికారులు సస్పెండ్ కూడా అయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను ఈనెల 9 (శనివారం) వరకు రాజకీయ పార్టీలు, వ్యక్తులు తెలుపవచ్చు. అట్టి అభ్యంతరాలను ఈనెల 26 వరకు పరిశీలించి వచ్చే సంవత్సరం జనవరి 5 న ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తారు.

ఓట్ల తొలగింపు, జోడింపులకు విధి విధానాలు

కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన నియమాలు, విధి విధానాల మేరకు ఒక అర్హుడైన ఓటరును జాబితా నుంచి తొలగించటం కష్టం. అయితే ఆ నియమాలకు విరుద్ధంగా రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ భారీ అక్రమాలకు జగన్ రెడ్డి పాల్పడుతుండటం ప్రజలందరూ ఇప్పటికే గమనించారు. మిగిలిన 5 రోజుల్లో అట్టి అక్రమాలను మరింత తీవ్రంగా అడ్డుకునేందుకు ఓట్ల తొలగింపుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నియమాలను, విధి విధానాలను తెదేపా నాయకులు, శ్రేణుల సౌలభ్యార్థం క్రోడీకరించింది.

**ప్రధాన నియమాలు, అనుసరించవలసిన పద్ధతులు :**

1. ఓటర్ల తొలగింపు కోరే వ్యక్తి ఆ నియోజకవర్గంలో ఓటరై ఉండాలి... తొలగింపును ఫారమ్ 7 ద్వారా మాత్రమే కోరాలి.

2. భౌతికంగా కానీ, ఆన్ లైన్ ద్వారా గానీ తొలగింపు కోరే వ్యక్తి తన పూర్తి పేరు, ఓటరు కార్డు, ఫోన్ నెంబర్ వివరాలు సమర్పించాలి.. అదేవిధంగా తొలగించదలచుకున్న ఓటర్ల వివరాలు కూడా సమర్పించాలి. ఈ నియమం అట్టి తొలగింపును కోరుకునే ఓటరు బంధువుకు కూడా వర్తిస్తుంది.

3. తొలగింపుకు కారణాలు.. నివాస మార్పు, మరణం, అర్హత వయసు కన్నా తక్కువ ఉండటం, ఒకటి కన్నా ఎక్కువ ఓట్లు ఉండటం వాటికి సంబంధించి స్పష్టమైన ఆధారాలను అభ్యంతరం చేసే వ్యక్తి సమర్పించాలి.

4. ఓట్ల తొలగింపు కోరుతూ దాఖలు చేసిన ఫారమ్ 7 లో సదరు వ్యక్తి పేర్కొన్న సమాచారం పూర్తి వాస్తవం అంటూ ఒక డిక్లరేషన్ ఇవ్వాల్సివుంటుంది. ఆ సమాచారం అసత్యమని రుజువైతే ఆ వ్యక్తికి ఒక సంవత్సరం పాటు జైలుశిక్ష, జరిమానా లేదా రెండు విధించవచ్చు.

5. ఓటరు తొలగింపు కోరుతూ దాఖలు చేయబడిన ఫారమ్ 7 వివరాలను ఈఆర్ఓలు/ఏఈఆర్ఓలు వారం రోజులపాటు బహిరంగ సమాచారం కోసం ప్రదర్శించాలి.

6. తొలగింపుకు పరిశీలనలో ఉన్న ఓటర్లకు ఆ మేరకు ఎస్ఎంఎస్ ద్వారాకానీ పోస్టు ద్వారాగానీ సమాచారం అందించాలి.

7. ఓట్ల తొలగింపుకు వచ్చిన దరఖాస్తులకు ఈఆర్ఓలు పరిష్కరించాల్సివుంటుంది. తగు నిర్ణయానికి వారు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది.

8. ప్రతి ఓటు తొలగింపుకు సంబంధించి సదరు ఈఆర్ఓ కారణాలు నమోదు చేయాలి.

9. ఎన్నికల తరుణంలో ఎన్నికల అధికారులు సుమోటో (తమకు తాము)గా ఓట్లను తొలగించరాదు.

**గంపగుత్త(బల్క్) గా ఓట్ల తొలగింపు కోరినప్పుడు**

**అనుసరించాల్సిన ప్రక్రియ :**

- ఒక వ్యక్తి ఫారమ్ 7 ద్వారా 5 ఓట్ల కంటే ఎక్కువ తొలగింపు కోరినప్పుడు అట్టి దరఖాస్తులను ఈఆర్ఓ పరిశీలించి, యోగ్యతను నిర్ధారించుకోవాలి. కేంద్ర ఎన్నికల సంఘం నియమాల మేరకు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు రోజుకి 10 అభ్యంతరాలను లేవనెత్తవచ్చు. ఎన్నికల సవరణ జరుగుతున్న పూర్తి కాలంలో 30 అభ్యంతరాలకు మించి ప్రస్తావిస్తే ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు నిజనిర్ధారణ చేయాలి.
- అట్టి ప్రతి డిమాండ్ ను ఏఈఆర్ఓ, బీఎల్ఓ, ఉప తహశీల్దార్ లతో కూడిన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి ఏఈఆర్ఓ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి.
- గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల బీఎల్ఏ (బూత్ లెవల్ ఏజెంట్) లకు క్షేత్రస్థాయి పరిశీలనకు సంబంధించిన సమాచారాన్ని అందజేసి వారిని త్రిసభ్య కమిటీతో పర్యటించేందుకు అనుమతించాలి.
- ఇట్టి పరిశీలన సమయంలో ఓట్ల తొలగింపు కోరిన వ్యక్తి తప్పనిసరిగా ఉండేలా చూడాలి.
- క్షేత్రస్థాయి పరిశీలన నివేదిక ఆధారంగా ఈఆర్ఓ విచారణ చేపట్టి ఆ సమయంలో అభ్యంతరం తెలిపిన వ్యక్తి హాజరయ్యేలా చూడాలి.
- ఓటరు తొలగింపు డిమాండ్ సబబే అని నిర్ధారణ అయితే తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు.
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి పైన పేర్కొన్న నియమాలు, విధి విధానాలను జిల్లా కలెక్టర్ నుండి బీఎల్ఓ వరకు మొత్తం ఎన్నికల యంత్రాంగం తూ.చ తప్పకుండా పాటించాలి.

**మిగిలిన 5 రోజుల్లో ఉధృతం చేయాల్సిన కార్యాచరణ**

**పైన పేర్కొన్న నియమ నిబంధనల మేరకు తెదేపా నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు మరింత ఉధృతంగా క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాన్ని తెదేపా ఈ క్రింది విధంగా నిర్ధారించింది :**

1. ఓట్ల తొలగింపుకు ఆయా నియోజకవర్గాలకు చెందని వ్యక్తులు చేసిన దరఖాస్తులను తిరస్కరించాలని డిమాండ్ చేయాలి.

2. తొలగింపు దరఖాస్తులు చేసిన వ్యక్తులు నియమాల మేరకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వకుంటే వాటిని తిరస్కరించాలని కోరాలి.

3. ఓటర్ల తొలగింపు కారణాలకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు సమర్పించకపోతే అట్టి దరఖాస్తులను వ్యతిరేకించాలి.

4. ఫాం 7లో అభ్యంతరం చేసిన వ్యక్తి ఇచ్చిన డిక్లరేషన్ తప్పుడుదైతే సదరు దరఖాస్తును తిరస్కరించాలని డిమాండ్ చేసి అట్టివారిపై కేసు నమోదు చేయాలి.

5. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తరపున ఇప్పటికి వచ్చిన ఫాం 7ల వివరాలు, ఓట్ల తొలగింపుకు కారణాలు తెలపాలని ఈఆర్ఓ, ఏఈఆర్ఓలను డిమాండ్ చేయాలి.

6. అక్రమంగా ఓటును తొలగిస్తే సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వెంటనే ఫిర్యాదు చేయాలి.

7. అక్రమంగా తొలగించబడిన ఓటర్లకు తిరిగి ఓటు హక్కు కల్పించమని ఫాం 6 ద్వారా దరఖాస్తు చేయాలి.

8. ఆధారాలు చూపకుండా ఊరిలో ఉండటంలేదు అన్న సాకుతో వేలాదిమందికి నోటీసులు ఇస్తున్న నియోజవర్గాల్లో వచ్చిన అభ్యంతరాలను అధికారుల నుండి హక్కుగా పొంది అట్టి అభ్యంతరాలను తిరస్కరించాలని డిమాండ్ చేయాలి.

పైన పేర్కొన్న విధంగా పూర్తి అవగాహనతో ఈ 5 రోజుల్లో ఓట్ల అక్రమాలను తీవ్రస్థాయిలో అడ్డుకోవాలని తెదేపా నాయకత్వం ఆశిస్తోంది.

## ద్వారంపూడి దోచుకున్నదంతా నయా పైసాతో సహా కక్కిస్తాం: జవహర్



అమరావతి: కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరెడ్డి అడ్డగోలుగా దోచుకున్నదంతా కక్కిస్తామని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వస్తున్న కుక్క బిస్కెట్లు తిని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి లాంటి వారు మొరుగుతున్నారని సోమవారం ఒక ప్రకటనలో జవహర్ విమర్శించారు. లోకేష్ వేసే ప్రతి అడుగు, చెప్పే ప్రతి మాట వైకాపా పాలకుల గుండెల్లో తుపాకీ తూటాల్లా దిగుతున్నాయి. యువత భవిష్యత్తుకై ప్రజల మధ్యకు యువనేత వచ్చారు. యువగళం యాత్రకు అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. అది చూసి ఓర్వలేని జగన్ రెడ్డి తన పెంపుడు ఎమ్మెల్యేలు, మంత్రులకు స్క్రిప్ట్ రాసి వాళ్ల చేత మొరిగిస్తున్నాడు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం చేతకాక అప్పుల ఊబిలోకి నెట్టి చివరకు గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు. కోడి కత్తి డ్రామాలు, గొడ్డలి వేట్లు, దొంగ దారుల్లో అధికారం దక్కించుకునే సంస్కారం వైసీపీలోనే ఉంది. నమ్మిన ప్రజలను మోసం చేయటం వైసీపీ నైజం. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా, ధర్మ మార్గంలో చట్ట సభలకు వెళ్లారు తప్ప.. దొడ్డి దారిన కాదు. వైకాపా ఎంపీలు రాజ్యసభకు ఎలా వెళ్లారు? అది కూడా దొడ్డి దారేనా? వైసీపీ నేతలకు రాజ్యాంగమన్నా, చట్టాలన్నా లెక్కలేకుండా పోయింది. లోకేష్ ఓడిపోయినా కృంగి పోలేదు. ప్రజల మధ్యనే ఉండి ప్రజానాయకుడిగా ఎదిగారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూసి వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. అందుకే దిగజారుడు రాజకీయం మొదలు పెట్టారు. ఎన్ని అడ్డదారులు తొక్కినా, ఎన్ని డ్రామాలు ఆడినా, ఏం చేసినా ఈ సారి అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీనే. వైసీపీ పతనానికి కౌంట్ డౌన్ మొదలైంది. వైసీపీ దుకాణం సర్దుకునే సమయం దగ్గర పడింది. ద్వారంపూడి లాంటి వారు దొడ్డి దారిన దారుణంగా సంపాదించి ఏ దొడ్డిలో ఎంత దాచిపెట్టారు అధికారంలోకి రాగానే బయటపెడతాం. దోచుకున్నదంతా కక్కిస్తాం. తప్పకుండా వారిని శిక్షిస్తామని

## గుడివాడ టీడీపీ ఇన్‌చార్జిగా వెనిగళ్ల రాము

### అరకు ఇన్‌చార్జిగా దొన్నుదొర

అమరావతి: కృష్ణా జిల్లా గుడివాడ, అల్లూరి జిల్లా అరకు అసెంబ్లీ నియోజకవర్గాలకు టీడీపీ ఇన్‌చార్జిలను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గుడివాడ ఇన్‌చార్జిగా వెనిగళ్ల రాము ను, అరకు ఇన్‌చార్జిగా సియ్యారి దొన్నుదొరను నియమించినట్లు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా అరకు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిగా కిడారి శ్రావణ్ కుమార్ ను నియమించినట్లు చెప్పారు.

## విశాఖకు కార్యాలయాల తరలింపు తగదు

### హైకోర్టులో రాజధాని రైతుల పిటిషన్

క్యాంప్ ఆఫీసు ముసుగులో పలు ప్రభుత్వ కార్యాలయాలను విశాఖకు తరలించడంపై ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలయింది. రాజధాని రైతులు ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించారు. రైతుల తరపున లాయర్ ఉన్నం శ్రవణ్‌కుమార్ పిటిషన్ వేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి ముసుగులో విశాఖపట్నంలో సీఎం క్యాంప్ ఆఫీసు, ఇతర మంత్రులు, అధికారుల ఆఫీసుల ఏర్పాటుపై పిటిషన్‌లో అభ్యంతరం తెలిపారు. ఆఫీసుల మార్పు కుదరదని ఇప్పటికే హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం తేల్చి చెప్పిన అంశాన్ని రైతులు గుర్తుచేశారు. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లారని, అయినా స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించిందని రైతులు పేర్కొన్నారు. రాజధాని తరలించడం సాధ్యం కాక చివరకు ఉత్తరాంధ్ర అభివృద్ధి ముసుగులో ఆఫీసులను తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు అభ్యంతరం తెలిపారు.

చైతన్యరథం

# తెలంగాణ పగ్గాలు రేవంత్ చేతికి

- సీఎల్పీ నేతగా ఖరారు చేసిన కాంగ్రెస్ అధిష్టానం
- 7న ప్రమాణస్వీకారం
- అదే రోజున పూర్తిస్థాయి మంత్రివర్గం

హైదరాబాద్, చైతన్యరథం: తెలంగాణా సీఎంగా రేవంత్‌రెడ్డి పేరు ఖరారయ్యింది. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. అధికారికంగా ప్రకటించినప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకుడిగా రేవంత్‌రెడ్డి పేరునే కాంగ్రెస్ అధినాయకత్వం ఖరారు చేసింది. అయితే డిప్యూటీ సీఎంలు, మిగిలిన మంత్రివర్గం మీద ఇంకా కసరత్తు నడుస్తూ ఉండడంతో ముందుగా అనుకున్నట్లు సోమవారం రాత్రి చేయాలనుకున్న ప్రమాణస్వీకారం వాయిదాపడింది. అయితే మంగళ, బుధవారాలు మంచిరోజులు కాకపోవడంతో ఈనెల 7వ తేదీన అంటే గురువారం ఉదయం 10 గంటలకు పూర్తిస్థాయి మంత్రివర్గంతో రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయనున్నారు. పెద్దఎత్తున నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సోనియా, రాహుల్, ప్రియంకా హాజరుకానున్నారు. కాంగ్రెస్ తన సంప్రదాయానికి భిన్నంగా శాసనసభపక్ష నేత ఎన్నికల విషయంలో ఈసారి వడివడిగా అడుగులు వేసింది. ఫలితాలు వచ్చిన రోజునే గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాల్సిందిగా కోరారు. అదే రోజున సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారనే ప్రచారం కూడా సాగింది. ఆ రోజు కాకపోయినా మరుసటిరోజే సిఎల్పీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అధికారాన్ని మల్లిఖార్జున ఖర్గేకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గతంలో సిఎం అభ్యర్థి ఎవరనేది తేల్చేందుకు కాంగ్రెస్ పార్టీ రోజుల కొద్దీ కసరత్తు చేసేది. కానీ ఈసారి మాత్రం చాలా త్వరగానే నిర్ణయం తీసుకున్నారు.

సోమవారం ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎల్లా హొటల్లో సీఎల్పీ సమావేశం జరిగింది. సీఎం అభ్యర్థి ఎవరనేది నిర్ణయించే అధికారాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు అప్పగిస్తూ ఏకవాక్య తీర్మానాన్ని సీఎల్పీ ఆమోదించింది. దాదాపు గంట పాటు జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి విజయాన్నిందించిన తెలంగాణా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ కూడా తీర్మానాన్ని ఆమోదించామని కాంగ్రెస్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. అయితే సీఎల్పీ సమావేశం అనంతరం కొద్ది గంటల్లోనే అధినాయకత్వం సీఎం అభ్యర్థి పేరును ప్రకటిస్తుందని, సోమవారం రాత్రి 8.30 గంటలకే రాజ్‌భవన్‌లో సీఎంగా రేవంత్‌రెడ్డి, ఆయనతోపాటు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణ స్వీకారం చేస్తారని, ఆ తర్వాత 9వ తేదీన పూర్తిస్థాయి మంత్రివర్గంతో భారీగా ప్రమాణస్వీకారోత్సవం ఉంటుందని వార్తలు వచ్చాయి. దీనికి తగ్గట్లుగానే రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారోత్సవానికి ఏర్పాట్లు కూడా ప్రారంభమయ్యాయనే వార్తలు వచ్చాయి. ఈలోపు తెలంగాణ రెండో శాసనస సభను రద్దు చేస్తూ మూడో శాసనసభను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర గవర్నర్ తమిళసై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. కానీ మంత్రుల విషయం తేలాల్సి ఉన్నందున ప్రమాణస్వీకారత్సోవం వాయిదాపడినట్లు తెలిసింది. మరోవైపు అధికారులు ముఖ్యమంత్రి, కొత్త మంత్రుల కోసం సచివాలయాన్ని సిద్ధం చేశారు. పాత మంత్రుల నేమ్‌ప్లేట్లను తొలగించారు. సలహాదారుల ఆఫీసులన్నీ ఖాళీ చేశారు. కాగా గత ప్రభుత్వంలో ఉన్న సలహాదారులంతా తమ పదవులుకు రాజీనామా చేశారు. వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఓఎస్‌డీలు తమ పదవులకు రాజీనామా చేశారు.

## చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేయటమే మన లక్ష్యం

- ఆలం నరసానాయుడు

అనంతపురం, చైతన్యరథం: ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకోవడమే మనందరి ధ్యేయం అని రాష్ట్ర కార్యదర్శి,ద్విసభ్య కమిటి సభ్యులు ఆలం నరసానాయుడు పేర్కొన్నారు. సోమవారం ఆయన పుట్లూరు మండలం సురేపల్లి గ్రామంలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అభివృద్ది పూర్తిగా శూన్యంగా మారిందని, అవినీతి మాత్రం తారాస్థాయికి చేరిందని వాపోయారు. ఈ రాష్ట్రంలో దోపిడి దౌర్జన్యాలు దుర్మార్గాలు రోజురోజుకీ ఎక్కువైపోతున్నాయి అన్నారు. పల్లె ప్రాంతం నుంచి పట్టణాల వరకు అభివృద్ది బాటలో నడవాలన్నా భావి తరాల భవిష్యత్తు బాగుపడాలన్న ఒక్క చంద్రబాబు నాయుడు గారి తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అందుకోసం మనమందరం సమిష్టిగా సైకో వైసీపీ ప్రభుత్వం పై పోరాటం చేస్తూ టిడిపి విజయానికి కృషి చేస్తూ సీఎంగా చంద్రబాబునాయుడుని గెలిపించుకుందాం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలరంగయ్య,



జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్ నాయుడు,ఓబుళాపురం శ్రీనా,క్లస్టర్ ఇంచార్జ్ శివశంకర్ రెడ్డి, ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి విజయ్, మండల నాయకులు శ్రీనివాసులునాయుడు, బ్రహ్మయ్య, రామంజి, రామానాయుడు, రమేష్, పెద్దయ్య,సోమశేఖర్ నాయుడు, సదా, ఎంపీటీసీ సురేపల్లి వెంకట్ రెడ్డి ఓబులనాయుడు, నాగ సుబ్బరాయుడు భాస్కర్, అశోక్,ఆదినారాయణ రెడ్డి, భాస్కర్ నాయుడు, లచ్చుమయ్య, శ్రీనివాస్ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ లు,బూత్ కమిటీ ఇన్చార్జిలు, మండల సీనియర్ నాయకులు, సర్పంచ్లు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో

## వెయ్యి మందికి దుప్పట్లు, స్వీట్లు పంపిణీ

టీడీపీ జాతీయ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతుల విభాగం గౌరవ అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, బుచ్చి రాంప్రసాద్, కంచర్ల శ్రీనివాస్, విభిన్న ప్రతిభావంతుల విభాగం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పూదోట సునిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాస్ సొంత నిధులతో 1000 మందికి దుప్పట్లు, స్వీట్లు పంపిణి చేశారు.



కంచర్ల శ్రీనివాస్

## ఎంఎన్ఎఫ్‌కు షాక్.. మిజోరం జెడ్‌పీఎం వశం

ఐజ్వాల్: ఈశాన్య రాష్ట్రం మిజోరం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) కు గట్టి షాక్ తగిలింది. ఏకంగా ముఖ్యమంత్రి జోరంథంగా సహా డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు ఈ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. ప్రతిపక్ష జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జెడ్‌పీఎం) స్పష్టమైన మెజార్టీతో విజయం సాధించింది. దీంతో జడ్‌పీఎం అధ్యక్షుడు లాల్దుహోమా నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో మొత్తం 40 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 21 స్థానాలు అవసరం. జెడ్‌పీఎం పార్టీ 27 స్థానాల్లో విజయం సాధించగా మిజో నేషనల్ ఫ్రంట్‌కు 10, బిజెపికి 2, కాంగ్రెస్‌కు 1 స్థానం లభించాయి.

## అమరావతే రాజధాని

### మాస్టర్‌ప్లాన్‌ను గతంలోనే ఆమోదించామన్న కేంద్రం

ఢిల్లీ: అమరావతే ఏపీ రాజధాని అని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. దేశంలోని 28 రాష్ట్రాల రాజధానుల జాబితాను విడుదల చేసిన కేంద్రం, రాజధానుల జాబితాలో ఏపీ రాజధానిగా అమరావతికి స్థానం కల్పించింది. రాజ్యసభలో ఎంపీ జావెద్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు కేంద్రం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. దేశంలోని 29 శాతం రాష్ట్రాల రాజధానులకు మాస్టర్ ప్లాన్ లేదన్నది నిజమేనా? అని ప్రశ్నించిన ఎంపీ జావెద్ ప్రశ్నకు కేంద్ర పట్టాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రాల రాజధానులకు మాస్టర్ ప్లాన్ లేదన్న మాట అవాస్తవమన్న కౌశల్ కిషోర్ ఏపీ రాజధాని అమరావతితో సహా 28 రాష్ట్రాల రాజధానులకు మాస్టర్ ప్లాన్ ఉందని చెప్పారు. త్రిపుర రాజధాని అగర్తల, నాగాలాండ్ రాజధాని కోహిమాలు మినహా మిగతా రాజధానుల మాస్టర్ ప్లాన్ లను కేంద్రం గతంలోనే ఆమోదించినట్లు తెలిపారు.

## టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా జగన్ రెడ్డి మోసం చేస్తున్నాడు: జేసీ ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి: డబ్బు చెల్లించిన టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు వెంటనే ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఆందోళన చేపట్టారు. నా ఇల్లు- నా హక్కు నినాదంతో టిడ్కో లబ్దిదారులతో కలిసి సోమవారం ర్యాలీకి యత్నించారు. ర్యాలీకి అనుమతిలేదంటూ పోలీసులు అడ్డుకున్న నేపథ్యంలో తాడిపత్రిలో ఉద్రిక్త వాతవరణం నెలకొంది. డబ్బు చెల్లించిన టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు వెంటనే ఇళ్ల పనులు పూర్తిచేసి స్వాధీనం చేయాలని, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆందోళన నిర్వహించారు. తాడిపత్రి మున్సిపాలిటీలో పేద, మధ్యతరగతి ప్రజల కోసం గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు వెంటనే అప్పగించాలని జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తాడిపత్రి మున్సిపాలిటీతోపాటు, సమీప గ్రామాల నుంచి పెద్దఎత్తున లబ్దిదారులు, టీడీపీ కార్యకర్తలు తరలిరాగా జేసీ ప్రభాకర్ రెడ్డి, తాడిపత్రి టీడీపీ ఇన్ ఛార్జి జేసీ అస్మిత్ రెడ్డిలు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో భారీ ర్యాలీగా వెళ్లటానికి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. అప్పటికే భారీగా కార్యకర్తలు ర్యాలీకి రావటంతో భారీగా పోలీసులు మోహరించి, ర్యాలీ ముందుకు వెళ్లనీయలేదు. దీంతో జేసీ ప్రభాకర్ రెడ్డి, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఆ సందర్భంగా మాట్లాడిన జేసీ, తాము శాంతియుతంగా ర్యాలీ చేస్తున్నామని తెలిపారు. డబ్బు చెల్లించిన లబ్దిదారులకు నిర్మాణం పూర్తైన ఇళ్లు అప్పగించకుండా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మోసం చేస్తున్నాడని ఆరోపించారు. లబ్దిదారులకు డబ్బు వెనక్కి ఇవ్వకపోగా, ఇల్లు కూడా అప్పగించలేదని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రావడం సంతోషదాయకం

### త్వరలోనే సినీ పరిశ్రమ తరపున ప్రభుత్వ పెద్దలను కలుస్తాం: అల్లు అరవింద్

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం సంతోషదాయకమని టాలీవుడ్ సీనియర్ నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధారణ మెజారిటీతో గెలిచిన సంగతి తెలిసిందే. దీనిపై అరవింద్ స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం సంతోషదాయకమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని, త్వరలోనే చిత్ర పరిశ్రమ తరపున కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను కలుస్తామని వెల్లడించారు. సినీ పరిశ్రమను ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వాలకు కొత్త కాదని పేర్కొన్నారు. ఇంతకు ముందున్న ప్రభుత్వాలు చిత్ర పరిశ్రమను ఎంతో ప్రోత్సహించాయని, ఈ ప్రభుత్వం కూడా అదే రీతిలో ప్రోత్సాహం అందిస్తుందని భావిస్తున్నామని అల్లు అరవింద్ వివరించారు.

## 4వ తేదీ దాటినా అందని వేతనాలు, పెన్షన్లు

డిసెంబర్ నెల 4వ తేదీ దాటినా ఏపీలో ఉద్యోగులు, పెన్షనర్లకి వేతనాలు, పెన్షన్లు అందలేదు. రాష్ట్రంలో ప్రతినెలా ఇదే తంతు అని ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లకు రూ.5,500 కోట్లు అవసరం. అందుకు అవసరమైన నిధులు లేక ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సర్దుబాటు కాలేదు. మంగళవారం రిజర్వు బ్యాంకులో సెక్యూరిటీ బాండ్ల వేలంతో రాష్ట్ర ఖజానాకు రూ.3 వేల కోట్లు జమకానున్నాయి. ఆ నిధులు జమ అయితేనే కనీసం సగం మందికి జీతాలు, పెన్షన్లు అందే అవకాశం ఉంది.

# తుఫాన్ ముంచుకొస్తున్నా పట్టని జగన్‌రెడ్డి: గోరంట

- పక్క రాష్ట్ర రాజకీయాల ప్రభావం బాగా తగిలింది
- తుఫాన్ వల్ల జరిగే ఆస్తి, ప్రాణ నష్టానికి ముఖ్యమంత్రే బాధ్యుడు
- వరి, ఉద్యానవన పంటలు దెబ్బతింటాయని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోలేదు?
- కనీసం ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కూడా రైతులకు ఇవ్వలేదు
- ధాన్యం సేకరణకు అవసరమైన హార్వెస్టర్లు, ట్రాక్టర్లు అందుబాటులో లేవు.



అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యం, చేతగాని విధానాలతో రైతాంగం తీవ్రమైన కష్టాలు అనుభవిస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. వరదలు, తుఫాన్‌లు వచ్చినా, కరువు పరిస్థితులు తలెత్తినా రైతుల్ని ఆదుకోవాలనే కనీస స్పృహ కూడా పాలకులకు లేకుండా పోయిందని ఆవేదక వ్యక్తం చేశారు. మిచౌంగ్ తుఫాన్ ఎఫెక్ట్ కంటే.. పక్కరాష్ట్ర రాజకీయాల ఎఫెక్ట్ జగన్ రెడ్డికి బాగా తగిలిందని ఎద్దేవాచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా రైతులకు అందించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో నీళ్లు అందక వరి పైరు ఎండిపోయింది. ఆ ప్రాంతాల్లోనే కాదు, రాయలసీమకు కూడా జగన్ రెడ్డి ప్రభుత్వం నీళ్లు అందించలేకపోయింది. రైతుల గురించి ఆలోచించకుండా, వ్యవసాయం గురించి పట్టించుకోకుండా, నాగార్జున సాగర్ డ్యామ్ పై కావాలనే నాటకాలు ఆడారు. నీటి కేటాయింపులకు సంబంధించిన ఇండెంట్ పెట్టకుండానే పోలీసుల్ని డ్యామ్ పైకి పంపి యుద్ధవాతావరణం సృష్టించారు. ప్రభుత్వం ఈ పని చేయకముందు.. ప్రకాశం జిల్లాకు కనీసం తాగునీరు కూడా అందించలేకపోయిందని గోరంట్ల తప్పుబట్టారు.

## రైతులకు కనీసం టార్పాలిన్లు కూడా అందించలేదు

మిచౌంగ్ తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంది. రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి ముందస్తు సహాయ చర్యలు చేపట్టలేదు. యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంలో విఫలమైంది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు కోటిరూపాయల చొప్పున నిధులు విడుదలచేస్తే రైతుల సమస్యలు తీరిపోతాయా? వరిపైరు కోతకొచ్చింది.. కొన్ని చోట్ల తుఫాన్ హెచ్చరికలతో రైతులు హార్వెస్టర్లతో ధాన్యం కుప్పలు పోసేశారు. ఈ పరిస్థితుల్లో రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం సర్వరోగాలకు నివారిణిగా ఆర్బీకేలు (రైతుభరోసా కేంద్రాలు) ఉన్నాయని చెబుతూ తప్పించుకుంటోంది. ధాన్యం తడవకుండా చేసేందుకు అవసరమైన టార్పాలిన్లు రైతులకు అందించలేదు. ఎన్ని ఆర్బీకేలు రైతుల కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయి. రైతుల వద్దకు ఎందరు సిబ్బంది, అధికారులు వెళ్లారు.. ఎన్ని హార్వెస్టర్లను ప్రభుత్వం అందుబాటులో ఉంచింది? టీడీపీ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు వందలాది హార్వెస్టర్లు.. ట్రాక్టర్లు రైతులకు అందుబాటులో ఉంచి ధాన్యాన్ని పొలాల్లో నుంచి సురక్షితప్రాంతాలకు తరలించాం. ధాన్యం వెంటనే కొని.. రైతుల్ని ఆదుకున్నాం. ప్రచార పిచ్చితో అన్నింటిపైనా జగన్ రెడ్డి తన ఫోటోలు.. బొమ్మలు వేయిస్తున్నాడు. కనీసం ఆయన బొమ్మలు వేసుకునైనా రైతులకు టార్పాలిన్లు ఇచ్చినా బాగుండేది. ఆ పనీ చేయలేకపోయాడని గోరంట్ల విమర్శించారు.

## బిక్కుబిక్కుమంటూ తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రావడంలేదు

ప్రచండ వేగంతో మిచౌంగ్ తుఫాన్ రాష్ట్రాన్ని కమ్మేస్తుంటే.. రైతుల్ని, మత్స్యకారుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా? నీరో చక్రవర్తిలా తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుంటే సరిపోతుందా? టీడీపీ ప్రభుత్వంలో ఇలాంటి సందర్భాల్లో చంద్రబాబు నేరుగా రైతుల వద్దకు వెళ్లి.. వారికి అండగా నిలిచారు. అలానే వేటకు వెళ్లడం వీలుకానప్పుడు మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థికసహాయం..నిత్యావసరాలు అందించారు. హుద్ హుద్ తుఫాన్ విశాఖ మహానగరాన్ని ధ్వంసం చేస్తే.. కేవలం వారంలోనే నగరం మొత్తాన్ని చక్కదిద్దిన ఘనత చంద్రబాబుది. ఆయన పరిపాలనా దక్షత అలాంటిది. కానీ నేడు జగన్ రెడ్డి ఏంచేస్తున్నాడు? అధికారుల్లోనే చలనం లేదు. తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కడా అధికారులు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. ముఖ్యమంత్రేమో బిక్కుబిక్కుమంటూ ప్రాణభయంతో తాడేపల్లి నుంచి బయటకు రాడు. తాను కదలడు సరే.. కనీసం అధికారుల్ని అయినా జిల్లాలకు పంపాలి కదా! మిచౌంగ్ తుఫాన్ తీరం దాటేటప్పుడు భారీస్థాయిలో గాలులు వీస్తాయి.. దాంతో చాలాప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం.. విద్యుత్ స్తంభాలు నేలకొరగడం.. తీరప్రాంతాల్లోని నివాసాలు దెబ్బతినడం జరుగుతుంది. వీటన్నింటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ఎలాంటి సమాచారం లేదు. ఈ ప్రభుత్వాన్ని నమ్ముకోకుండా ప్రజలే అప్రమత్తంగా ఉండి .. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా జాగ్రత్తపడాలి. ఈ ముఖ్యమంత్రి.. ఈ ప్రభుత్వం రైతు కూలీలు..రైతులకు వ్యతిరేకం. నీటిపారుదల.. గ్రామీణ పంచాయతీరాజ్.. వ్యవసాయ శాఖాధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలకు అండగా ఉండాలి. చంద్రబాబునాయుడు ప్రకృతి విపత్తుల్ని సమర్థవంతంగా ఎదుర్కొంటారని పేరు. ఆయన హయాంలో తుఫాన్లు .. వరదలు వచ్చి నష్టం జరిగినా.. బాధితులకు వెంటనే సహాయ అందేది. అధికారులు ఆగమేఘాలపై స్పందించేవారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిలోనే చలనం లేకపోతే.. అధికారుల్లో ఉంటుందా అని గోరంట్ల ప్రశ్నించారు.

## పక్క రాష్ట్ర పరిణామాలతో జగన్ రెడ్డికి భయం పట్టుకుంది

ఈ ముఖ్యమంత్రికి పక్క రాష్ట్రంలో జరిగిన పరిణామాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యింది. ఏపీతో పోలిస్తే అక్కడ జరిగిన అవినీతి తక్కువే. దానికే అక్కడి ప్రజలు ఆ ప్రభుత్వాన్ని పీకిపారేశారు. దాంతో ఏపీలో తన పరిస్థితి..తన ప్రభుత్వ పరిస్థితి ఏమిటనే భయం జగన్ రెడ్డికి పట్టుకుంది. ప్రజల్లోకి వెళ్లి.. వారి సమస్యలు తెలుసుకొని వారికి వెన్నుదన్నుగా నిలవలేని..వెన్నుపూస లేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. గతంలో ఉభయరాష్ట్రాల మధ్య నీటివివాదం తలెత్తినప్పుడు గవర్నర్ తో సంప్రదించి సమస్యలు పరిష్కారమయ్యేలా చంద్రబాబు చూశారు. ఈ ముఖ్యమంత్రిలాగా ప్రజల్ని మోసగించడానికి డ్యామ్‌లపైకి పోలీసుల్ని పంపలేదు. వారం, వారం బటన్ నొక్కుడు అంటూ ప్రచారపిచ్చితో ప్రజలసొమ్ము తన సాక్షి దినపత్రికకు.. తనకు బాకా ఊదే మీడియాకు దోచిపెడుతున్నాడు. తుఫాన్ వల్ల జరిగే నష్టానికి ముఖ్యమంత్రే బాధ్యుడు. సాంకేతిక పరిజ్ఞానంతో తుఫాన్ ప్రభావాన్ని ముందే గుర్తించి.. రైతుల్ని అప్రమత్తం చేసి.. అధికారుల్ని రంగంలోకి దించితే నష్టం జరక్కుండా ఉంటుంది. అసలు అలాంటి ఆలోచనే జగన్ రెడ్డి చేయడు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించి..ప్రజలు దినదిన గండంగా బతుకుతున్నారు. అధికారులు.. మరీ ముఖ్యంగా పోలీస్ వ్యవస్థలోని కొందరు అధికారులు ఇప్పటికైనా తమ పనితీరు మార్చుకుంటే మంచిది. తెలంగాణ డీజీపీకి పట్టిన గతి వచ్చేవరకు పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు పలుకుతున్నాం . ప్రభుత్వానికి తొత్తులుగా మారి.. అరాచకానికి పాల్పడే వారు తగిన మూల్యం చెల్లించుకుంటారు. ముఖ్యమంత్రి అసమర్థుడిగా ఉన్నంత మాత్రాన అధికారులు తమ సమర్థతను కోల్పోవాల్సిన పనిలేదని బుచ్చయ్యచౌదరి హితవు పలికారు.



## రైతులను ఆదుకోవడంలో జగన్ విఫలం : నక్కా ఆనందబాబు

వేమూరు (చైతన్యరథం): రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలం అయిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీమంత్రి నక్కా ఆనందబాబు మండిపడ్డారు. సోమవారం వేమూరులో పర్యటించిన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేమూరులో దాదాపుగా లక్ష ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారని.. వరి పైర్లు సాగు చివరి దశకు వచ్చి ధాన్యంతో నిండుగా ఉందని చెప్పారు. తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతినే ప్రమాదకర పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికి ఈ ప్రాంతంలో దాదాపుగా 20శాతం మాత్రమే హార్వేస్టర్లతో కోతలు కోయించారని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలల్లో రైతులకు భరోసా మాత్రం కనిపించడంలేదన్నారు. తుపాను వస్తుందని ఏపీ ప్రభుత్వం హెచ్చరికలు చేయడం తప్ప ధాన్యం కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రైవేటు వ్యక్తులకు సిరులు కురిపిస్తుందని చెప్పారు. రైతులకు తుపాను సమయంలో ధాన్యం ఆరబోసుకునే పరిస్థితి కూడా మార్కెట్ యార్డులో లేదని ప్రభుత్వం వాటిని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపానుకు పంటలు దెబ్బతిని ధాన్యం నీటమునిగి రంగుమారే, మొలకలు వచ్చే పరిస్థితి ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని చెప్పారు. ప్రభుత్వం గతంలో రంగుమారిన, మొక్క వచ్చిన కొనుగోలు చేస్తామని గొప్పగా ప్రకటించి చివరికి గింజకూడా కొనకపోడంతో రైతులకు పెట్టుబడి భారంగా మారుతుందన్నారు. ఈ సారైనా సీఎం జగన్ రైతులకు న్యాయం చేస్తారా లేదా అని ప్రశ్నించారు. అధికారులు నష్టం అంచనా నిష్పక్షపాతంగా వేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నిష్పక్షపాతంగా నష్టపరిహారం అందించాలని నక్కా ఆనందబాబు కోరారు.

# పంట నష్టానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: కొల్లు



మచిలీపట్నం: ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కళ్ల ముందే పంటలు నీళ్లలో నానుతుంటే రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం ఆయన పార్టీ నేతలతో కలిసి మచిలీపట్నం నియోజకవర్గం గుండు పాలెం, చిన్నాపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొల్లు మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పండించుకున్న పంట చేతికి అంది వస్తుందనుకునే సమయానికి తుఫాన్ వల్ల మొత్తం నీళ్లుపాలయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంట మొత్తం నీళ్లలో తేలుతూ ధాన్యం కుళ్లి పోతోందన్నారు. ఇది కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జరిగిన నష్టమేనన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు జూన్ మాసం కల్లా నీళ్లు ఇచ్చి సెప్టెంబర్, అక్టోబర్ మాసానికి పంట చేతికందే విధంగా చేశారు. దాని ద్వారా నవంబర్, డిసెంబర్ లో వచ్చే తుఫాన్లు తప్పించుకునేలా ఆలోచన చేశారు. నీళ్లు సకాలంలో అందించడానికి పట్టిసీమ ప్రాజెక్టును తీసుకొచ్చారు. జగన్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలు విస్మరించి పట్టిసీమ ప్రాజెక్టును నీరుగార్చిందని విమర్శించారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న అంబటి రాంబాబుకి అసలు ఆ శాఖ మీద కనీసం అవగాహన లేకపోవడం దౌర్భాగ్యం. పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులను నీరుగార్చడం వలన సకాలంలో నీళ్లు అందించలేక చేతికందిన పంటను రైతులు కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు ముందుగానే వాళ్ళకి రేషన్ ఇచ్చి, నిత్యాసర సరుకులు ఇచ్చి ఆదుకునేది. ఈరోజు కనీసం వచ్చి పలకరించే నాధుడు లేకపోవడం బాధాకరం. వరి పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. రైతాంగం పక్షాన పోరాటం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని కొల్లు స్పష్టం చేశారు.

కృష్ణాజిల్లా రైతు విభాగం అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూసరైన సమయంలో ప్రభుత్వం స్పందించకపోవటంతో చేతికి అందిన పంటని రైతులు నష్టపోతున్నారన్నారు. మాజీ జడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, కాగిత గోపాలరావు, లంకె శేషగిరి,, సలీం, వన రాజు, చిన్నం శేఖర్, లింగం విజయ్, రాయన శివ, పిన్నింటి అయ్యప్ప తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాద్రోహులుగా 31 మంది వైసీపీ ఎంపీలు!

ఆంధ్ర ప్రదేశ్ ప్రయోజనాలను తాకట్టు పెట్టి ప్రజాద్రోహులు గా మిగిలిపోయారు 31 మంది వైసిపి ఎంపీలు. ఆంధ్రప్రదేశ్ నుండి 22 మంది పార్లమెంట్ సభ్యులు,9 మంది రాజ్యసభ సభ్యులు మొత్తం 31 మంది అధికార పార్టీ ఎంపీలు వుండి ఎం ఉద్దరించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పార్లమెంట్ లో రాష్ట్ర విభజన హామీలపై,రాష్ట్ర హక్కులపై,రాష్ట్ర సమస్యల పై పోరాడి సాధిస్తారని ప్రజలు ఆశించారు.కానీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీల అమలు చెయ్యక పోయినా,రాష్ట్రానికి ఏమి ఇవ్వక పోయినా 31 మంది ఎంపీలు వుండి కూడా తమ అధినేత సియం జగన్ రెడ్డి పై వున్న కేసుల కోసం రాజీపడి రాష్ట్ర ప్రయోజనాలు ఒక్కొక్కటి తాకట్టు పెట్టారు. 31 మంది వైసిపి ఎంపీలు పార్లమెంట్ ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయ్యారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు విభజన హామీలు అమలు చెయ్యడం లేదని, అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక హెూదా సాధించలేదని వీరంగాలు వేస్తూ విన్యాసాలు చేసిన జగన్ రెడ్డి, నేడు విభజన హామిలు అమలుకోసం,ప్రత్యేక హెూదాకోసం పార్లమెంట్ లో వైసిపి ఎంపీలు చేసిన పోరాటం ఏమిటో చెప్పగలరా ? 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధించి తీరుతామంటూ వూరు,వాడా ప్రగల్భాలు పలికిన జగన్ మోహన్ రెడ్డి కేంద్రం మెడలు వంచకుండా ప్రధాని కనపడితే కాళ్ళ పై ఎందుకు పడుతున్నారు? జగన్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదా దక్కింది కాబట్టి ఇప్పుడు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అక్కరలేదా? రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు కావస్తున్నా రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అనేక హామీలకు కేంద్రప్రభుత్వం పంగనామాలు పెట్టింది.నిజంగా విభజన హామీలు సాధించాలన్న పట్టుదల వుంటే,రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలన్న ఉద్దేశ్యం వుంటే డిసెంబర్ 4 నుంచి జరుగుతున్నపార్లమెంట్ సమావేశాల్లో విభజన హామీల పై కేంద్రాన్ని నిలదీయాలి.గత తెలుగుదేశం ప్రభుత్వం హెూదా కోసం,విభజన హామీలు అమలు కోసం అధికారాన్ని త్యాగం చేసి కేంద్రం పై వీరోచిత పోరాటం చేసింది.కేంద్ర ప్రభుత్వం పై పార్లమెంట్ లో అవిశ్వాసం పెట్టి ఆంధ్రప్రదేశ్ కి జరిగిన అన్యాయాన్ని జాతీయ స్థాయిలో వెలుగెత్తి చాటింది.

**31 మంది వైసిపి ఎంపీలు ఉత్సవ విగ్రహాలుగా,**

ఆంధ్రప్రదేశ్ నుండి వైసీపీ కి చెందిన 31 మంది ఎంపీలు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు.పోలవరం రాష్ట్రానికి చాలా కీలకమైన భారీ నీటి ప్రాజెక్టు.ఈ ప్రాజెక్టు పూర్తిచేయడానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపినా ఎంపీలు నోరుమెదపలేదు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలని,వంద శాతం నిధులు కేంద్రమే ఇవ్వాలని విభజన చట్టంలోస్పష్టంగా ఉన్నప్పటికీ పదేళ్లు కావస్తున్నా ప్రాజెక్టు పూర్తికి అవసరమైన నిధులను ఇవ్వకుండా కేంద్రం లోని మోడీ సర్కార్ మడత పేచీలు పెడుతున్నది. నిర్వాసితుల పునరావాసం తమ బాధ్యత కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం బుకాయిస్తున్నా 31 మంది ఎంపీలు నోరు మెదపకుండా ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోయ్యారు. కర్ణాటక ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందటానికి కేంద్రప్రభుత్వం కర్ణాటక లోని అప్పర్ భద్ర నీటి ప్రాజెక్టుకు మాత్రం బడ్జెట్‌లో ఏకంగా రూ.5300 కోట్లు కేటాయించినా ఎంపీలు మాట్లాడలేదు, ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల తుంగభద్ర దిగువ ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతానికి ప్రమాదం ఏర్పడు తుందని నిపుణులు హెచ్చరించినా ఎంపీలు కానీ, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కానీ నోరు విప్పలేదు. విభజన చట్టాన్ని తుంగలో తొక్కి,బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును దిక్కరిస్తూ ఏక పక్షంగా కృష్ణాజలాలు పంపిణీ కి కేంద్రం నిర్ణయం తీసుకోన్నది. కేంద్రప్రభుత్వం తెలంగాణలో రాజకీయ ప్రయోజనం పొందేందుకు తీసుకొన్న నిర్ణయంతో రాయలసీమ శాశ్వతంగా ఎడారిగా మారి పోనున్నది. అయినా వైసిపి ఎంపీలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి తన రాజకీయ ప్రయోజనాలు కాపాడటానికే ప్రాధాన్యత ఇచ్చారు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోలేదు.తాము గెలిపించిన వైసిపి ఎంపీలు ఎవరి ప్రయోజనాలు కాపాడటానికి ఉన్నారో, ఎవరి రాజకీయ ప్రయోజనాలు కాపాడుతున్నారో ప్రజలే అర్థం చేసుకోవాలి.

**విభజన హామీలు కేంద్రం దయాదాక్షిణ్యంకాదు రాష్ట్రం హక్కు.**

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీ కరణ చట్టంలో పేర్కొన్నవిశాఖ రైల్వే జోన్,జాతీయ ప్రాజెక్టు,కడప ఉక్కు పరిశ్రమ,వెనుక బడిన జిల్లాలకు బుధేల్ ఖండ్ తరహా ప్యాకేజీ వంటి అంశాలను పార్లమెంటే ఆమోదించింది.తర్వాత అదే చట్టాన్నిపార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చాపచుట్టింది.ఇచ్చిన హామీలు ఏది కూడా అమలు కాలేదు. రాష్ట్రానికి తలపెట్టిన మరో అతి పెద్ద ద్రోహం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ.రాష్ట్రానికే మణిహారం అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తిగా అమ్మెయ్యాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి,మన హక్కుగా చెప్పుకొనే విశాఖ ఉక్కును ముక్కలు,ముక్కలు చేసి తెగనమ్మడానికి ముందుకు పోతున్నా31 మంది ఎంపీలు మాట్లాడటం లేదు. గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ వంటి సంస్థలకు కేటాయించలేదు.కేటాయించినా కూడా అరకొర నిధులే విదిలించారు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, విశాఖ, విజయవాడ మెట్రోరైళ్లకు అతిగతిలేదు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, విశాఖ, విజయవాడ మెట్రోరైళ్ల నిర్మాణం కేంద్రం దయాదాక్షిణ్యమేమీ కాదు. రాష్ట్రం హక్కు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన చట్టబద్ధ హామీలు యిచ్చి పదేళ్ళు అవుతున్నా అవి ఆచరణకు నోచుకోలేదు.రాష్ట్రంలో రైల్వేలైన్లు అనేకం పెండింగ్‌లో ఉన్నాయి. కొన్నిరైల్వే లైన్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనలు లేవు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుపై కూడా ఎలాంటి ప్రస్తావన లేదు.గత పదేళ్లుగా ఎదురు చూస్తున్న కడప స్టీల్‌ప్లాంట్, దుగ్గరాజుపట్నం పోర్టుల నిర్మాణాలకు నిదులు కూడా మొండి చెయ్యి చూపినా అధికార పార్టీ ఎంపీలు కానీ,ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కానీ తీవ్రంగా వ్యతిరేకించిన దాఖలాలు లేవు.

**గతప్రభుత్వ ప్రభుత్వ హయాంలో అనేక కేంద్ర సంస్థలు,**

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విభజన చట్టంలోని అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు రాష్ట్రంలో ఏర్పాటయ్యాయి. జగన్ అధికారంలోకి వచ్చాక పెద్ద పెద్ద పోర్టులు, సహజ వనరులయిన రాష్ట్ర సంపదను అదానీకి దారాదత్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం రాష్ట్రానికి ఎయిమ్స్, ఐఐటీ, గిరిజన, వ్యవసాయ యూనివర్సిటీ సహా మొత్తం 11 కేంద్ర ప్రభుత్వ సంస్థలను తీసుకు వచ్చింది. వీటితో పాటు పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం కోసం రూ.21,154 కోట్లు తీసుకొచ్చి ఖర్చు పెట్టింది. తెలంగాణలో ఉన్న 7 పోలవరం ముంపు మండలాలను ఏపీ లో భాగం చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించింది. విభజన సమస్యలపై జగన్ నిర్లక్ష్య వైఖరితో పోలవరాన్ని బ్యారేజీ గా మారుస్తున్నారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థల ఆస్తులు, నిధుల పంపిణీ, ఉద్యోగుల విభజన వంటి సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే వున్నాయి. షెడ్యూల్ 9లో పేర్కొన్న 91 సంస్థలకుగానూ 44 సంస్థల విభజన మాత్రమే పూర్తయింది. విభజన చట్టంలోని పార్ట్ 9లో సెక్షన్ 84 నుంచి 91 వరకు నదీ జలాల నిర్వహణకు సంబంధించిన సమస్యలు కూడా ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి.రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన చట్టబద్ధ హామీలుయిచ్చి పదేళ్ళు అవుతున్నా ఇవి ఆచరణకు నోచుకోక పోవడానికి కారణం జగన్ కేంద్రానికి సాగిల పడటమే. తనపై ఉన్న అక్రమాస్తుల కేసులు కోర్టుల్లో విచారణకు రాకుండా, మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాశ్ రెడ్డి అరెస్టు కాకుండా ఎప్పటికప్పుడు ఢిల్లీస్థాయిలోమేనేజ్ చేసుకోవడం కోసమే అధికారంలోకి వచ్చినట్టు వుంది తప్ప కేంద్రం పై వత్తిడి తెచ్చి విభజన హామీల అమలుకు కృషి చేసి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినట్లు లేదని ప్రజలే అంటున్నారు. రాష్ట్రాని కి కొత్తగా ఆస్తులు సమకూర్చడం ఎలాగూ చేతగాక పోగా ఉన్న ఆస్తులను కూడా స్వప్రయోజనాల కోసం అదానీ,అంబానీలకు కట్ట బెట్టడం ఏమిటి?

**జగన్ కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు,**

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏదో ఒక పేరుతొ నాలుగున్నరేళ్లుగా ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రధానిని,కేంద్ర మంత్రులను కలుస్తున్నారు తప్ప సాధించిన ఫలితం శూన్యం. విభజన హామీలు పై వినతిపత్రాలు సమర్పిస్తూ జగన్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు విడుదల చేస్తున్నారు.ఈ నాలుగున్నరేళ్లలో జగన్ దాదాపు 25 సార్లు ఢిల్లీ వెళ్లారు.వెళ్లిన ప్రతిసారి అవే అభ్యర్థనలతో తేదీ లు మార్చి అవే ప్రకటనలు విడుదల చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఏమి సాధిస్తున్నారని ప్రజలు,రాజకీయ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ శున్య హస్తాలతో తిరిగి రావడం తప్ప ఏరోజూ కూడా తాను రాష్ట్రానికి ఈ హామీ సాధించుకొచ్చానని జగన్ గర్వంగా చెప్పుకొన్న పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వచేస్తున్న మోసాన్ని ఎండగట్టకుండా,నిలదీయకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన కేసుల కోసం కేంద్ర పెద్దలకు సాగిలపడి రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హెూదాతో రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు, ఉద్యోగాలు, పరిశ్రమలు వస్తాయని యువతని రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నేడు ప్రత్యేక హెూదా పై కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదు? ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళేది విభజన హామీలు అమలుకోసం అని చెబుతారు.కానీ మొరపెట్టుకొనేది ఇతర అంశాలు అని ప్రజలు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అదనపు అప్పులు తెచ్చుకోవడానికి అనుమతి కోసం, తన సీబీఐ,ఈడీ,బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసులును సర్దుబాటు చేసుకునేందుకే ప్రధాని మోదీతో, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాతో సమావేశమవుతున్నారన్న చర్చకూడా జరుగుతోంది. జగన్ కేసులు నుండి బయట పడాలి అంటే కేంద్ర పెద్దలు చల్లని చూపు అవసరం. అందుకే జగన్ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం,కేసులకోసం 31 మంది ఎంపీలను కేంద్రానికి తాకట్టు పెట్టారు. మోడీ ప్రభుత్వ దన్నుతో లాభాల్లో వున్న గంగవరం పోర్టును కారు చౌకగా అదానీ, అంబానీలకు, గనులు, ఇతర సహజ వనరులను కట్టబెట్టారు.రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకించకుండా జగన్ ప్రభుత్వం ఈ విధంగా సాగిలా పడితే రాష్ట్ర భవిష్యత్తు ఎం కావాలి?పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు చెయ్యక పోయినా 31 మంది ఎంపీలు నోరు మెదపక పోవడం ప్రజాద్రోహం కాదా? రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నా పట్టించుకోకుండా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోయిన 31 మంది ఎంపీలు ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పొయ్యారు. రాష్ట్ర హక్కులు హరిస్తున్నా,మీ కేసుల మాఫీ కోసం రాజీపడి జగన్మోహన్ రెడ్డి మెతక వైఖరి అవలంభిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను బలిపీఠం పైకి నెట్టడం సమర్ధ నీయమా? ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టంగా అర్థం అవుతున్నా కేంద్రానికి మోకరిల్లి జగన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధించి తీరుతామంటూ రాష్ట్రమంతా పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి హెూదా దక్కింది కాబట్టి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అక్కరలేదు అన్న విధంగా వ్యవహరిస్తున్నారు.ఫలితం లేని ఉత్తిత్తి అభ్యర్ధనలు,ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చెయ్యడం వల్ల ఫలితం ఏముంది. మీరు మెడలు వంచడంకాదు,కేంద్రం మెడలు వంచండి.కావునా ఇటువంటి పనికి మాలిన ఎంపీలను గెలిపించడం వలన తమకు,రాష్ట్రానికి ఒరిగిన ప్రయోజనం ఏమిటో ప్రజలే తెలుసుకొని ఇటువంటి ఉత్సవ విగ్రహాలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం వున్నది.

## బడుగు, బలహీనవర్గాలకు అండ టీడీపీ: బొండా

విజయవాడ: పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం సాయంత్రం విజయవాడ 62వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున స్థానికులు టీడీపీలోకి స్వచ్ఛందంగా చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొండా ఉమామహేశ్వరరావు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. మేరీ, వేమగిరి గణేష్ ఆధ్వర్యంలో సునీల్ కుమార్, నాగరాజు, ధనలక్ష్మి, స్వప్న, వెంకటేశ్వర రావు, కార్తిక్, అప్పారావు, గణేష్, సాయి, రాజేశ్వరి, సత్యవతి, చిన్ని, నూకరత్నం, స్వర్ణ దుర్గ తదితరులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ వైసీపీ స్వార్ధపూరిత రాజకీయాలకు వందలాది కుటుంబాలు బలయ్యాయన్నారు. వచ్చే ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పసుపుజెండా ఎగరేయడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని కోరారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. అన్నివర్గాలకు సమన్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యతనిచ్చి అన్నివిధాలా అండగా నిలుస్తామని భరోసానిచ్చారు.



తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ అధికారంతోకి వచ్చాక అమలు చేసే సంక్షేమ పథకాల గురించి వివచించారు. ప్రజలు తెలుగుదేశం పార్టీకి, అధినేత చంద్రబాబు నాయుడుకి బ్రహ్మరథం పడుతుంటే ఓర్వలేని జగన్ రెడ్డి పిచ్చి చేష్టలు చేస్తున్నాడని విమర్శించారు. దమ్ముంటే నేరుగా ఎదుర్కోవాలని, దొంగ దెబ్బ తీయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, సెంట్రల్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆరుమళ్ళ గోపిరెడ్డి, డివిజన్ ఇంచార్జి పైడి శ్రీను, డివిజన్ అధ్యక్షుడు తొట్టెంపూడి ఉదయ్ శంకర్, కొమ్మినేని రమేష్, కత్తులు దుర్గారావు, రావిపాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకి ఇచ్చిన హామీ ఏమైంది జగన్ రెడ్డీ!

**- కాలవ శ్రీనివాసులు**



రాయదుర్గం చైతన్యరథం: అగ్రి గోల్డ్ డిపాజిట్ దారులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం కోసం సీపీఐ చేస్తోన్న ఒక్క రోజు సత్యాగ్రహ దీక్షకు రాయదుర్గంలో సోమవారం ఆయన సంఘీభావం తెలిపారు. అక్కడే బాధితులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులకు రూ. 1183 కోట్లను విడుదల చేస్తానని, తాను గెలిచిన వారంలోగా సమస్యను తీరుస్తానని పాదయాత్రలో జగన్ మాయమాటలు చెప్పాడన్నారు. దాదాపు 20 లక్షమంది అగ్రి గోల్డ్ బాధితులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారన్నారు. చాలా ఏళ్లుగా న్యాయస్థానంలో నలిగిపోతున్న ఈకేసులో బాధితుల కోసం తెలుగుదేశం ప్రభుత్వం తక్కువ మొత్తం డిపాజిట్ దారులను ఆదుకోవడం కోసం రూ.250 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. టిడిపి హయాంలో దాదాపుగా 143 మందికి చంద్రబాబు ఆర్థిక సహాయం అందించారన్నారు. నాలుగున్నరేళ్లలో ఒక్కరికైనా రూ.10 లక్షలు ఇచ్చావా అని జగన్ రెడ్డిని ప్రశ్నించారు.

# ఆగిపోయిన కాలవ పనులు... నష్టపోతున్న రైతులు!

- అసమర్థుడు అందలమెక్కితే అన్నదాతలకు అన్యాయం జరుగు తుందనడానికి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పాలనే పెద్ద ఉదాహరణ
- మండిపడ్డ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం): అసమర్థుడు అందల మెక్కితే అన్నదాతలకు అన్యాయం జరుగు తుందనడానికి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పాలనే పెద్ద ఉదాహరణగా మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా సోమవారం ఆయన మాల్యం బ్రాంచ్ కెనాల్ దుస్థితిపై తన 34వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. హంద్రీనీవా 36వ ప్యాకేజీ ద్వారా రూ.260కోట్ల వ్యయంతో తెలుగుదేశం ప్రభుత్వంలో మాల్యం బ్రాంచ్ కాలువ పనులను చేపట్టామన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు 16500 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరిచ్చే అవకాశం కల్పిం చామన్నారు. తరతరాలుగా కరవు కాటకాలకు గురవుతున్న గ్రామాలను సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. టిడిపి హయాంలో జీడిపల్లి నుండి కలేకుర్తి చెరువుకు హంద్రీనీవా నీటిని తీసుకొచ్చామన్నారు. ఎమ్మెల్యే "కాపు" అసమర్థత వల్లే నేడు కాలువలు ముళ్ల పొదలతో నిండుకున్నాయన్నారు. కనేకల్లు మండలంలో సోల్లాపురం, హనకనహల్, మాల్యం, తుంబిగనూరు గ్రామాలకు సాగు నీరందించే ఈ పథకాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని "కాపు"ను నిలదీశారు. టిడిపి హయాంలో తాను ప్రారంభించిన అభివృద్ధి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదన్నారు. అవినీతి, అక్రమార్జనలో ముని గితేలు తున్న "కాపు"నకు రైతు సమస్యలు పట్టవన్నారు. రైతులకు మంచి చేసే ఈ పథకాన్ని అర్థాంతరంగా ఆపిన "కాపు" అభివృద్ధి నిరోధకుడిగా చరిత్రలో నిలిచిపో తాడన్నారు. తాను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే కృష్ణా జలాలతో సస్యశ్యామలంగా ఈ ప్రాంతాన్ని మార్చేవాడినని తెలిపారు. "కాపు" అసమర్థత, చేతకానితనం రైతులకు శాపంగా మారాయన్నారు. ఇప్పటికే ప్రజలు ఎమ్మెల్యే "కాపు"ను వేస్ట్ ఫెలోగా గుర్తించారని ఆయన దుయ్యబట్టారు. రాబోయే సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. త్వరలో ఏర్పడబోయే టిడిపి ప్రభుత్వంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని కాలవ శ్రీనివాసులు రైతులకు భరోసా ఇచ్చారు.


## ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా అన్నా క్యాంటీన్ : జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం): ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడంలో భాగంగాపేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద సుమారు 10 నెలల కాలం నుండి ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం కిర్లంపూడి మండలం శృంగరాయిని పాలెం గ్రామానికి చెందిన కిర్లంపూడి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గొడే బాల ఆర్థిక సహాయంతో సమకూర్చిన భోజనాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం అన్నా క్యాంటీన్ భోజనం చేసిన జ్యోతుల.... ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహా వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదు

- టీడీపీకి పెరుగుతున్న ప్రజాధరణ... వంతల రాజేశ్వరి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు



రంపచోడవరం (చైతన్యరథం): జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని, నాలు గున్నరేళ్ల వైసీపీ పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని నియో జకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ వంతల రాజేశ్వరి పేర్కొన్నారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప జగన్ ప్రభుత్వం సాధించిందేమి లేదన్నారు. అన్ని విధాలుగా సర్వనాశనమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగల సమర్థుడు చంద్రబాబునాయుడు అని ప్రజలు గ్రహించారని కాబట్టే టీడీపీలోకి రోజు రోజుకు వలసలు పెరిగిపోతున్నాయన్నారు. సోమవారం ఎటపాక మండలం పిచూకలపాడు పంచాయతీ తునికిచెరువు గ్రామానికి చెందిన వైసీపీ నేత గుండి సీతారామయ్య ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి వంతల రాజేశ్వరి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వా శ్రీనివాస్,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు,అరకు పార్లమెంట్ రైతు నాయకులు కానూరీ బుల్లయ్య, గోమ్ము కొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి,ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు,వేపూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో జగన్‌రెడ్డి విఫలం

- వారం ముందే వాతావరణ శాఖ హెచ్చరించినా మొద్దు నిద్రపోతున్న జగన్
- పంటలు దెబ్బతిన్న రైతులను సకాలంలో ఆదుకోవాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన మిగ్ జాం తుఫాను రాష్ట్రంపై ముంచుకొస్తుంటే జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో ముసుగుతన్ని పడుకున్నాడని, గత వారం రోజుల నుంచి నెల్లూరులో భారీ వర్షాలు పడి రైతులు పంట నష్టపోతున్నా కనీసం నష్టనివారణ చర్యలు తీసుకోకపోవడం దారుణమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లులేని చోట్ల వివాదాలు సృష్టించడం కాదు.. వరద నీటిలో కొట్టుకుపోతున్న రైతుల గురించి ఆలోచించాలన్నారు. వ్యవసాయ, సాగునీటి శాఖ మంత్రులు గాని, ముఖ్యమంత్రి గాని ఈ తుఫానుపై ఒక్క గంటైనా సమీక్ష చేశారా? సంబంధిత అధికారులను అలెర్ట్ చేశారా? అని నిలదీశారు. సోమవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాండూస్, నివర్ వంటి తుఫాన్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆ అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. 100 కి.మీ వేగంతో భారీ గాలులు వీస్తూ వచ్చే ఈ తుఫానుకు పెద్దఎత్తున నష్టం జరిగే ప్రమాదం ఉందని, రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరు అలెర్ట్ గా ఉండాల్సిన ఈ విపత్తు పట్ల ప్రభుత్వం మొద్దునిద్ర పోతూ రైతు కష్టాన్ని వరదపాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత తుఫానుతో కోతకు సిద్ధంగా ఉన్న వరి, ఆరబెట్టిన ధాన్యం రాశులకు తీవ్ర నష్ట వాటిల్లుతోందని, ధాన్యం రాశులను కాపాడేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు, గోనె సంచులు పంపిణీ చేయలేదని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు పంపిణీ చేయడంతో పాటుగా వర్షానికి తడిచిన, రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తుఫాను ప్రభావం చూపే లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు, సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. రైతులు సైతం తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మన్నవ మోహనకృష్ణ సూచించారు.

## రైతు రక్తం పీల్చే రాబందులు ఈ పాలకులు

- సకాలంలో స్పందించకుండా విపత్తు వచ్చిన తర్వాత మేలుకోవటం చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందమే
- వర్షాలకు పంట నానుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది?
- తుపాను కారణంగా అవస్థలు పడుతున్న రైతుల్ని పరామర్శించిన వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షాలకు నానిపోతున్నా పట్టించుకోని ప్రభుత్వం, పాలకులు ఉండి ఏం ప్రయోజనమని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. పామర్రు మండలంలోని జనిగొల్లుపల్లి గ్రామంలోని రైతుల్ని పరామర్శించారు. సకాలంలో పంట కొనుగోలు చేయలేదు. కనీసం వాటిని దాచిపెట్టేందుకు గోతాలు ఇవ్వలేదు. వర్షం నుండి కాపాడుకునేందుకు పట్టాలివ్వలేదు. చివరికి కొనుగోలు చేసేలా, వాటిని తరలించేందుకు వాహనాలు కూడా ఏర్పాటు చేయలేని ఈ దుర్మార్గపు ప్రభుత్వం ఎవరి కోసం ఉన్నట్లు అని నిలదీశారు. తేమ 20% కంటే తక్కువ ఉంటే మాత్రమే కొనుగోలు చేస్తామని మిల్లర్లతో చెప్పించి రైతుల్ని నట్టేట ముంచారు. గతంలో ఆర్టీజీఎస్ ద్వారా వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసి అప్రమత్తం చేసేవారు. జగన్ రెడ్డి వచ్చాక ఆర్టీజీఎస్ వ్యవస్థను అటకెక్కించారు. ప్రజల్ని అప్రమత్తం చేసి అండగా ఉండాల్సిన ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాష్ట్రాన్ని లూటీ చేయడంపైనే దృష్టి పెట్టారు. రైతన్న కన్నీటికి కారణమైన ఈ ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు ఓటు పేరుతో ప్రజల వద్దకు వచ్చే అర్హత ఉందా అని వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరు పల్లి గణేష్, మొవ్వ మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావు, గ్రామ ఎంపీటీసీ ఎర్నేని అరవింద్, పార్లమెంట్ నాయకులు దాలిపత్తి ప్రసాద్, మంతెన రామాంజనేయులు, పానుగంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## సంకీర్ణ ప్రభుత్వం కోసం ప్రజల ఎదురుచూపులు

మండపేట (చైతన్యరథం): "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో పర్యటిస్తుంటే ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, తెలుగుదేశం, జనసేన సంకీర్ణ ప్రభుత్వం కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణంలో 1,29 వార్డులకు సంబంధించిన విజయలక్ష్మీ నగరలో "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ తదితరులు క్లస్టర్ 5లో యూనిట్ 19లో ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించారు. ఈ పర్యటనకు టిడిపి, జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావటంతో అందరూ మరింత ఉత్సాహంతో అడుగులు వేస్తూ పర్యటన సాగించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎప్పుడు ఎన్నికలు వస్తాయా? అని తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాన్ని ఎప్పుడు అధికారంలోకి తీసుకువద్దామా అనే ఆలోచన ప్రతీ ఒక్కరిలోను కనిపిస్తుందని అన్నారు. మండపేట నియోజకవర్గంలో తోట త్రిమూర్తులు ఇసుక, గ్రావెల్ దోపిడి చేస్తూ అవి కప్పిపుచ్చుకోవటానికి రకరకాలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

## సర్పంచ్ హక్కులు కాలరాస్తే గ్రామాల అభివృ ఎలా సాధ ్య ం :బండార స త్యానంద రావ



కొత్తపేట (చైతన్యరథం): సర్పంచుల హక్కులను కాలరాస్తే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు ప్రశ్నించారు. రావుల పాలెం కాపు కళ్యాణ మండపంలో గ్రామాల అభివృద్ధికై సర్పంచుల శంఖారావం కార్యక్రమానికి సత్యానందరావు హాజరై గ్రామ వికాస పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ.. సర్పంచులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో కొత్తపేట నియోజకవర్గ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్.పి.టి.సీలు పాల్గొని 11వ తారీకున జోన్2 పరిధిలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరగబోయే సమావేశానికి హాజరు కావాలని ముఖ్య అతిధిగా పాల్గొన్న బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో సర్పంచులు కేవలం ఉత్సవ విగ్రహాల మిగిలిపోయారు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన నిధులు విధులు హక్కుల కోసం పార్టీలకు అతీతంగా సర్పంచులంతా పోరుబాట పట్టాలని రాష్ట్ర సర్పంచుల సమాఖ్య కార్యదర్శి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమజిల్లా ఇంచార్జీ చెల్లిబొయిన హెలీనా అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కాయల జగన్నాధం మరియు ఇతర సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మాజీ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం): తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో నియోజకవర్గం టీడీపీ నేత ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించారు. ఉలవపాడు మండలంలో పలు గ్రామాలలో తుఫాన్ పునరావాస కేంద్రాలకు వెళ్లి, బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. అక్కడ కల్పిస్తున్న వసతులు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, ఇతర ఆహార పదార్థాలను బాధితులకు అందజేశారు. విపరీతమైన గాలులు, భారీ వర్షం పడుతున్నా లెక్క చేయకుండా... పార్టీ నేతలతో కలిసి మేమున్నామంటూ బాధితులకు ఇంటూరి నాగేశ్వరరావు భరోసా కల్పించారు. ముందుగా మన్నేటికోట పంచాయతీ పరిధిలోని జివిఆర్ ఎస్టి కాలనీలో నాగేశ్వరరావు పర్యటించారు. కాలనీ మొత్తం జలదిగ్బంధంలో చిక్కుకోవడాన్ని గమనించారు. అక్కడ నుంచి పునరావాస కేంద్రానికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. అక్కడ విద్యుత్ సరఫరా లేకపోవడాన్ని గమనించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వందమందికి పైగా ఉండే తమ కాలనీలో, ఒక్కరికి కూడా పక్కా ఇళ్లు లేకపోవడం వల్ల వర్షాలు కురిసిన ప్రతిసారి ఇలాగే ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తెలిపారు. గేదెలు, మేకలు, ఇతర మూగజీవాలను అక్కడే వదిలేసి వచ్చామని ఆవేదనతో చెప్పారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత ఏడాది కూడా ఇదే పరిస్థితి వచ్చిందని, అప్పుడు ఎవరూ పట్టించుకోకపోతే, కాలనీవాసులకు తాను అండగా నిలిచి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉలవపాడు కోటిరెడ్డి గుంట కాలనీలో పర్యటించిన ఆయన... అక్కడివారుపడుతున్న బాధలను చూసి చలించిపోయారు. ఇళ్లచుట్టూ వరదనీరు చేరుకున్నప్పటికీ, వారంతా అక్కడే ఉండడాన్ని గమనించి ప్రశ్నించారు. పక్కనే ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో తమను తలదాచుకోవాలని అధికారులు చెప్పారని, అయితే కాలనీలోని 80 మందికి అక్కడ చోటు సరిపోవటం లేదని బాధితులు తెలిపారు. దీంతో నాగేశ్వరరావు అక్కడ నుంచే అధికారులతో మాట్లాడి, కాలనీ వాసులను మరో సురక్షిత ప్రాంతానికి తరలించాలని, వరద బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఇంటూరి డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో మైనారిటీలతోనే మార్పు మొదలైంది

- గుంటూరులో ముస్లీం, మైనారిటీల ఆత్మీయ సమావేశం...
- పాల్గొన్న కోవెలమూడి, నజీర్, నాగుల్ మీరా, సయ్యద్ రఫీ



గుంటూరు (చైతన్యరథం): "రాష్ట్రంలో మైనారిటీలతోనే మార్పు మొదలైందని, ఇక్కడ నిర్వహిస్తున్న ముస్లిం మైనారిటీల సమావేశం ద్వారా ఇది స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపికి అవే చివరి ఎన్నికలు. జగన్ ఇంటికి, ఆ తర్వాత జైలుకు వెళ్లడం ఖాయం. వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయం." అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం యస్.వి.యన్ కాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... జగన్ అధికారంలోకి వచ్చిన అనంతరం మైనారిటీలను నిండా ముంచేశారని అన్నారు. దేశంలో మొదటిసారి మైనారిటీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనన్నారు. ఉర్దూను రెండో అధికారిక భాష చేయడమే కాకుండా హైదరాబాద్ లో ఉర్దూ యూనివర్సిటీ పెట్టించిన ఘనత తమదేనన్నారు. హజ్ హౌస్ ల నిర్మాణం, హైదరాబాద్ నుంచి నేరుగా మక్కాకు విమాన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దోచుకోవడం..దాచుకోవడం తప్ప మైనారిటీ వర్గాలకు జగన్ చేసిదేమి లేదన్నారు. చంద్రబాబుకు మైనారిటీలపై ఎప్పుడూ ప్రత్యేకమైన ప్రేమ ఉందని, రాష్ట్ర విభజన తరువాత కర్నూలులో మళ్లీ ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విజయవాడలో, కడపలో హజ్ హౌస్‌ల నిర్మాణంతో పాటు... ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా, దుల్హన్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. జగన్ దుల్హన్ పథకానికి అనేక ఆంక్షలు పెట్టారని, నాడు టీడీపీ ప్రభుత్వం రూ.163 కోట్లతో 32,722 మంది మైనార్టీ వధువులకు దుల్హన్ సాయం చేయగా... నేడు జగన్ రెడ్డి మైనార్టీ వివాహాలకు రూ.లక్ష ఇస్తానని ఉత్తుత్తి హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. విదేశీ విద్యోన్నతి పథకంలో 527 మైనార్టీ విద్యార్థులను విదేశాలకు పంపారు అని నేతలు తెలిపారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి ప్రాణాలు తీశారు. రైల్వే ట్రాక్‌పై భార్యా బిడ్డలను కట్టేసి కుటుంబం మొత్తం ప్రాణాలు తీసుకుంది. ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు రక్షణ లేదు, ఆస్తులకు రక్షణ లేదని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో మోసిన్, లాల్ వజీర్, చిన్న బాజీ, మీరావలి, రుస్తుం బాబు, నాగూర్, సుభాని, నాగూర్ బాషా,నన్నే, రఫీ, రబ్బానీ, జాఫర్, బాబు, రషీద్, కరీం, కరిమున్, మీరాబీ, అన్వర్, ఉమర్ వలి, నజీర్, జాన్ సైదా, గౌస్లా, రఫీ, ఆదంసా, ఖాదర్ బుడే తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ధర్మవరం సుబ్బారావు పర్యటన



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు ముంపు ప్రభావతి ప్రాంతాల్లో టీడీపీ నేత ధర్మవరం సుబ్బారావు పర్యటించారు. మాజీమంత్రి పొంగురు నారాయణ ఆదేశాల మేరకు 47, 48వ డివిజన్‌లలోని లోతట్టు ప్రాంతాల్లో టీడీపీ నేతలు క్లస్టర్ ఇంచార్జ్ ధర్మవరం గణేష్ కుమార్ తదితరులతో కలిసి పర్యటించారు. రాజేంద్రనగర్, కుక్కలగుంట, ఉయ్యాల కాలువ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వరద కారణంగా ఏదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ హయాంలో ధర్మవరం 20 ఏళ్ల కిందట వేసిన కాలువపైన వేసిన స్లాబ్ వల్ల చాలా వరకు ముంపు బారీనపడలేదన్నారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేశారు. కాలువలో పూడుకుపోయిన చెత్తను తొలగించారు. వరద ప్రాంతాల్లో ప్రభుత్వం వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని సుబ్బారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట భాస్కర్, మునిశేఖర్, పద్మబాయి, సునీత, ఆర్మాట్ శ్రీనివాసులు, కంచి క్రిష్ణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## విధులు, నిధులు లేని ఉత్సవ విగ్రహాల్లా గ్రామ సర్పంచ్‌లు



అన్నమయ్య జిల్లా (చైతన్యరథం): గత మూడు సంవత్సరాలుగా గ్రామాల్లో రోడ్లు, త్రాగునీరు, వీధి దీపాలు ప్రజలకు కనీస సౌకర్యాలు అందించలేక విధులు నిధులులేని ఉత్సవ విగ్రహాల్లా సర్పంచ్ లు మిగిలారని రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు సింగం శెట్టి సుబ్బరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పీలేరు పట్టణంలోని కడప రోడ్డులోని కేవీఆర్ కమ్యూనిటీ హాల్లో నియోజకవర్గ సర్పంచ్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వంలో రాజ్యాంగ బద్దంగా గ్రామీణ ప్రాంతాల్లో తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించలేక పోతున్నామని, 14,15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులు సర్పంచ్ లకు చేరకుండా జగన్మోహన్ రెడ్డి పక్కదోవ పట్టించి ప్రజలకు మోసం చేశారని అన్నారు. గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు గృహ సారదులను ప్రవేశపెట్టి, సర్పంచుల బాధ్యతలు, అధికారాలు, హక్కుల్ని నిర్వీర్యం చేస్తూ గ్రామీణ ప్రజలకు కనీస సౌకర్యాలు అందించలేని అసమర్థత ముఖ్యమంత్రిగా మిగిలారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఛాంబర్ ఆధ్వర్యంలో రాయలసీమ జోన్ 4 సమావేశం కడపలో ఈ నెల 15న జరగనుందని వారి డిమాండ్ల తో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హాజరు కానున్నారని తెలిపారు. 2024లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సర్పంచుల బాధ్యత, విధివిధానాలు ప్రకటించనున్నారని నియోజకవర్గ స్థాయిలో సర్పంచ్ లు,ఎంపిటిసిలు, మాజీలు సర్పంచ్ లు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిరెడ్డి, జనార్ధన్ గౌడ్, మాలతి, కాంతారావు,రెడ్డి రాము, లలిత, లక్ష్మీ ప్రసన్న, కమల్ నాథ్, చాను, షౌఖత్,భాస్కర, అప్పస్వామి,నియోజకవర్గ సర్పంచులు, మాజీ సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధనకు ఈనెల 8 నుంచి అంగన్వాడీ కార్మిక సంఘాల నిరవధిక సమ్మె...



అమరావతి (చైతన్యరథం): అంగన్వాడీ కార్మిక సంఘాలు తమ డిమాండ్లను పరిష్కారించాలని కోరుతూ ఈనెల 8 తేది నుంచి అంగన్వాడీ కార్మిక సంఘాల నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు టీడీపీ అంగన్వాడీ, డ్వాక్రా సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత వెల్లడించారు. అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ... సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్లు కమిషనర్‌కు సునీత లేఖ అందించారు. అంగన్వాడీల న్యాయమైన కోరికలు తీర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

## బాబుతోనే సంక్షేమం.... వైకాపా రాష్ట్రాభివృద్ధిని విస్మరించింది

- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుతోనే సంక్షేమ పాలన సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 47వ డివిజన్లో స్థానిక టీడీపీ నాయకులు బేసరి చిన్ని ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఒక వర్షం కురుస్తున్నా కానీ దానికి లెక్క చేయకుండా ఆదిరెడ్డి వాసు ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. పన్నులు, చార్జీలు పెంచనని హామీలు గుప్పించిన జగన్ అధికారంలోకి రాగానే ప్రజలపై ఎడా పెడా బస్సు, కరెంట్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచారని విమర్శించారు.

## మైలవరంలో నిర్విరామంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్

- 500 రోజులుగా పేదలకు నాణ్యమైన భోజనం అందజేత
- కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో 500 రోజులుగా దిగ్విజయవంతంగా పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్‌ను తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సందర్శి ంచారు. తెలుగుదేశం పార్టీ నాయకులు దాతల సహకారంతో ప్రతి రోజు వందల మందికి నాణ్యమైన భోజనం అందిస్తున్న "అన్నా క్యాంటీన్" 500వ రోజు సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకులు, పేదలతో కలిసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... పేదవాడి ఆకలి తీర్చాలన్న చంద్రబాబు ఆకాంక్షతో మైలవరంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టీడీపీ నాయకులు, దాతల సహకారంతో 500 రోజులుగా ప్రతిరోజు వందలమంది పేదల ఆకలి తీరుస్తుందని అన్నారు. ఆకలితో ఉన్నవాడికి పట్టెడు అన్నం పెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని, చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించారని ఉమా వ్యాఖ్యానించారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్ భవనాలను మూలనపెట్టి లిక్కర్ షాపులుగా మార్చాడని ధ్వజమెత్తారు. మైలవరంలో ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్‌ను తొలగించాలని ప్రభుత్వం యత్నించడం దారుణమన్నారు. నాడు చంద్రబాబు చేతులమీదుగా ఏర్పాటైన ఈ క్యాంటీన్ 500 రోజులుగా నిర్విరామంగా వర్షం వచ్చినా ఎండ వచ్చినా ఇబ్బంది లేకుండా ఉండాలని టీడీపీ హయాంలో రూ.36 లక్షలు కేటాయించి భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తే వైసీపీ సర్కార్ దానిని రద్దు చేసిందని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణాన్ని చేపట్టి చంద్రబాబు చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేస్తామని, మండలానికో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల కడుపు నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు అంధకారం

- తెలుగు యువత సమావేశంలో వెల్లడించిన టీడీపీ రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



**గన్నవరం (చైతన్యరథం):** రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న అంధ పాలనతో రాష్ట్ర జనాభాలో కోటిన్నర పైగా ఉన్న యువత భవిష్యత్తు అంధకారంగా మారిందని సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. సోమవారం రంగన్నగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్ అధ్యక్షతన గ్రామ తెలుగుయువత నూతన కమిటీని ఎన్నుకునేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ తెలుగుదేశంపార్టీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... అధికారంలోకి వస్తే 2.30 లక్షల ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేస్తామని, ప్రతి ఏడాది జనవరి మొదటి వారంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటలు నీటి మూటలుగా మారాయని, గత ప్రభుత్వం హయాంలో అమరావతి నిర్మాణంలో 15 లక్షల ఉద్యోగుల కల్పనకు శ్రీకారం చుడితే జగన్‌రెడ్డి అమరావతి నిర్వీర్యం చేశారని, తెలుగుదేశం పార్టీ హయాంలో ఐదు ఏళ్లలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మంది ఉద్యోగాలు ఇచ్చామని స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 64,000 మందికి ఉద్యోగాలు ఇస్తే జగన్మోహన్ రెడ్డి ఐటీ కంపెనీ లను తరిమేసి స్కిల్ డెవలప్మెంట్‌ని నిర్వీర్యం చేశారని అన్నారు. ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన యువగళం ద్వారా టిడిపి అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు ప్రతినెల 3000 రూ/-నిరుద్యోగ భృతి, పెద్ద ఎత్తున యువతకు లబ్ది కలిగేలా రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన వంటి చంద్రన్న హామీలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలుగు యువత శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రంగన్నగూడెం గ్రామ యువత నూతన కమిటీ అధ్యక్షులుగా కాట్రు సురేష్, ఉపాధ్యక్షులుగా ఆళ్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా బత్తిన గంగాధర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కనకవల్లి యాకోబు, కార్యదర్శిగా గుర్రాల శ్రీనివాసరావు, కోశాధికారిగా యడవల్లి నిరంజన రావు, అధికార ప్రతినిధిగా తొమ్మంద్రు ఆనందబాబు, మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మిచాంగ్ తుఫానుతో నీటమునిగిన తిరుపతి



తిరుపతి (చైతన్యరథం): బంగళాఖాతంలో ఏర్పడిన మిచాంగ్ తుఫాను కారణంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. తుఫాను తీరం దాటే సమయంలో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. తుఫాను కారణంగా తిరుపతిలో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో వరదనీరు చేరడంతో పలు కాలనీల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతోనే వరద నీరు రోడ్లపైకి వచ్చిందని టీడీపీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సోమవారం వర్షం కారణంగా నీట మునిగిన పలు కాలనీల్లో పర్యటించి ప్రజల నమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అసమర్థ పాలనతో రాష్ట్రంలో విచిత్ర పరిస్థితులు

- 33వేల మంది మహిళల మిస్సింగ్... కల్తీ సారా తాగి 5 లక్షల మంది మృతి
- టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోను ఇంటింటికి తీసుకువెళ్ళాలి భవిష్యత్తుకు గ్యారంటీలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో విచిత్ర పరిస్థితులు నెలకున్నాయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ 16వ డివిజన్ బాలాజీ నగర్, మహిళా పబ్లిక్ స్కూల్ రోడ్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల వివరాలతో ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ జనసేన, టీడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకున్నాయని అన్నారు. రాష్ట్రంలో 33 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని చెప్పారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న ఆరోపణలు కావని, పార్లమెంట్లో కేంద్రహోం శాఖా మంత్రి స్వయంగా చేసిన ప్రకటన అని చెప్పారు. మహిళలు కనిపించకుండా పోతే రాష్ట్రంలో పాలన సాగించడం ఎందుకని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వమే మద్యాన్ని విక్రయిస్తోందని, ప్రభుత్వం విక్రయిస్తున్న షాపుల్లోనే కల్తీ మద్యం సరఫరా అవుతుందని చెప్పారు. జగన్మోహన్రెడ్డిని ఇంటికి పంపడానికి జనసేనతో కలిసి టీడీపీ యుద్ధం చేయాలని నిర్ణయి ంచుకున్నామన్నారు. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి ప్రకటించే మ్యానిఫెస్టోను జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకువెళ్ళి విస్తృతప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో 165 సీట్లకు పైగానే టీడీపీ, జనసేన అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిచేలా చూడాలన్నారు. వైసీపీ నాయకులు ఏవిధంగా దొడ్డిదారిన వచ్చినా టీడీపీ, జనసేన నాయకులు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

**జనసేనపార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ...** అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ నెల 9వ తేదిలోగా ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ అపారమైన అనుభవం ఉన్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తూర్పు నియోజకవర్గంలోని జనసేన నాయకులను కలుపుకుని వెళుతున్న తీరు అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం రమేష్, చందు శివరామకృష్ణ, పఠాన్ హయ్యత్ ఖాన్, పోతిరెడ్డి అనిత తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి : లుక్కా

విజయవాడ (చైతన్యరథం): మిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మాజీ డైరెక్టర్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. తుఫాను వలన కోస్తా జిల్లాల్లో సోమవారం ఉదయం నుండి వర్షం పడుతుండడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. అధికారులు రెండు రోజుల నుంచి తుఫాను గురించి చెబుతున్నప్పటికి, గత వారంలో కోతలు కోసిన రైతులు ధాన్యాన్ని నూర్చినప్పటికీ 17%తేమ ఉంటేనే తీసుకుంటామని రైతు భరోసా కేంద్రాలు అలాగే రైస్ మిల్లర్లు పట్టుపట్టడం అన్యాయమన్నారు. తుఫాను ప్రభావం వల్ల తేమశాతం ఎక్కువగా ఉన్నప్పుడు దాన్యంలో తేమ శాతం ఎలా తగ్గుతుంది అని లుక్కా ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో మేము డైరెక్టర్ గా ఉన్నప్పుడు రైస్ మిల్లర్లు అందరూ డ్రైయర్లు ఏర్పాటు చేసుకోవాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, కానీ కేవలం జగన్ రెడ్డి ప్రభుత్వంలో 27 మంది మాత్రమే డ్రయర్లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. దళారీ వ్యవస్థకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు.



## తుఫాను బాధితులకు పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో భోజనం అందజేత



గూడూరు (చైతన్యరథం) :తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ ఆదేశం మేరకు మైచింగ్ తుఫాను కారణంగా కోట పట్టణంలోని నార్త్ గిరిజన కాలనీలో జోరు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజాసేవే పరమావధిగా నిరుపేద గిరిజనులు 300 మందికి భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ విభాగ అధ్యక్షులు జలీల్ అహ్మద్, ఎం.పీ.టీ.సీ సురేష్, నియోజకవర్గ మైనారిటీ ఉపాధ్యక్షులు నౌషాద్, కోట మండల ఉపాధ్యక్షులు అనీల్, మర్రి పోలయ్య, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అవగనిగడ్డ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పర్యటించారు. నాగాయలంక, కోడూరు మండలాలోని తీరప్రాంత గ్రామాలైన సంగమేశ్వరం, పాత ఉపకాలి, రామకృష్ణాపురం గ్రామాలలో పర్యటించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో కొందరికి మాత్రమే వసతి, భోజన సౌకర్యం కల్పించారని, నాలుగు రోజులుగా వేటకు వెళ్లకపోవడంతో ఉపకాలి గ్రామంలో తమకు తినడానికి తిండిలేదని గ్రామస్తులు బుద్ధప్రసాద్ వద్ద వాపోయారు. తుఫానులు వచ్చినప్పుడు తీరప్రాంత ప్రజల రక్షణకు గతంలో తుఫాను షెల్టర్లు నిర్మిస్తే, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని కూల్చారు తప్ప నిర్మించలేదని బుద్ధ ప్రసాద్ అన్నారు.

# ఓటమి నుండి పాఠాలు నేర్చుకోండి

## కాంగ్రెస్‌కు ప్రధాని మోదీ హితవు



ఢిల్లీ: ఉత్తరాదిన మూడు రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాషాయ జెండా రెపరెపలాడిన విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో కమలం పార్టీ విజయ దంకా మోగించింది. ఈ ఎన్నికల ఫలితాలపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి స్పందించారు. ప్రజలు నెగెటివిటీని తిరస్కరించారని ప్రతిపక్షాలనుద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. శీతాకాల సమామషౌల నిమిత్తం పార్లమెంట్‌కు వచ్చిన ప్రధాని మీడియాతో మాట్లాడారు. "ఈసారి శీతాకాలం కాస్త ఆలస్యమైంది. రాజకీయ వేడి మాత్రం విపరీతంగా పెరిగింది. ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సంతృప్తినిచ్చాయి. సుపరిపాలన, జనహితం కోసం పాటుపడిన వారికి ప్రజలు పట్టం కట్టారు. మహిళ, యువత, రైతులు, పేదలే ప్రధాన కులాలని నమ్మి... వారి సాధికారిత కోసం పనిచేస్తున్న వారికి ప్రజల నుంచి మద్దతు లభించింది. ప్రజల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తే... ప్రభుత్వ వ్యతిరేకత అనే పదం ఉండదని రుజువైంది" అని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన సూచనలు చేశారు. "నెగెటివిటీని ఈ దేశం తిరస్కరించింది. ఈ ఫలితాలను చూసిన తర్వాత ప్రతిపక్ష సభ్యులకు నేను ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. ఇది వారికి సువర్ణావకాశం. ఈ ఓటమిపై విసుగు చెంది ఆ నిరాశను పార్లమెంట్‌లో చూపించాలనుకునే ఆలోచనలు మానాలి. గత 9 ఏళ్లుగా వారికి అలవాటుగా మారిన నెగెటివిటీని పక్కనబెట్టి ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోవాలి. సానుకూల దృక్పథంతో ముందుకు సాగితే... ఈ దేశం కూడా వారిపై ఉన్న అభిప్రాయాన్ని మార్చుకుంటుంది. వారు ప్రతిపక్షంలో ఉన్నా సరే... వారికో సలహా ఇస్తున్నా. ప్రతి ఒక్కరి భవిష్యత్తు అద్భుతంగా ఉంటుంది.

నమ్మకాన్ని కోల్పోవాల్సిన అవసరం లేదు. మీ ఓటమి తాలూకు అసహనాన్ని పార్లమెంట్‌లో ప్రదర్శించొద్దు" అని మోదీ కాంగ్రెస్‌కు హితవు పలికారు. ఇక్క శీతాకాల పార్లమెంట్ సమామేల్లో సభ్యులంతా పలప్రదమైన చర్చలు జరపాలని కోరారు. నేటి నుంచి డిసెంబరు 28 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

## ఆప్ ఎంపీ రాఘవ్ చద్దాపై

# సస్పెన్షన్ ఎత్తివేత



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పై పడిన సస్పెన్షన్ వేటును రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖఢ్ సోమవారంనాడు రద్దు చేశారు. ఆయనపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. సభా కార్యక్రమాలకు హాజరుకాకుండా విధించిన సస్పెన్షన్ కారణంగా ఇంతవరకూ ఆయనకు పడిన శిక్ష సరిపోతుందని, ఇవాల్టి నుంచి ఆయన సస్పెన్షన్ రద్దు చేసే విషయాన్ని సభ పరిశీలించాలని ఆ తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు సస్పెన్షన్‌ను రద్దు చేయాలని రాజ్యసభ చైర్మన్ తీసుకున్న నిర్ణయంపై రాఘవ్ చద్దా సంతోషం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టుకు, రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖఢ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 115 రోజుల సస్పెన్షన్ కాలంలో తనను ఆదరించి, ఆశీస్సులు ఇచ్చిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు చెప్పారు. తాను సాగిస్తున్న పోరాటానికి అందరూ ధైర్యం ఇచ్చారని అన్నారు. గత ఆగస్టు 11న రాఘవ్ చద్దా పార్లమెంటు నుంచి సస్పెండయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ (సవరణ)-2023పై ప్రతిపాదిత సెలక్ట్ కమిటీకి అనుమతి తీసుకోకుండానే కొందరు సభ్యుల పేర్లను చేర్చినందుకు ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. రాజ్యసభ నేత పీయూష్ గోయెల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. దీనిపై సభా హక్కుల కమిటీ విచారణ జరిపి, నివేదిక ఇచ్చేంత వరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని రాఘవ్ చద్దా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. బేషరతు క్షమాపణకు ఆయన అంగీకరించడంతో ఆయన క్షమాపణను సానుకూలంగా పరిశీలించాలని రాజ్యసభ చైర్మన్‌కు అత్యున్నత న్యాయస్థానం

# కాంగ్రెస్ కొంపముంచింది ఆ నిర్ణయమే: మమతా బెనర్జీ



కోల్‌కతా: హిందీ గడ్డపై మూడు రాష్ట్రాల్లో (మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్) జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంపై తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోరాడాలని కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయమే కొంపముంచిందని పేర్కొన్నారు. ఇండియా కూటమిలోని సభ్యులతో సీట్లు పంచుకోకపోవడం వల్లే ఆ పార్టీ ఓటమి చవిచూసిందని అన్నారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ పరాజయం మాత్రమేనని, ప్రజల ఓటమి కాదని ఆమె నొక్కి చెప్పారు. అసెంబ్లీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించింది. ఒకవేళ వాళ్లు ఇండియా కూటమిలోని మిత్రపక్షాలతో సీట్లు పంచుకుని ఉండుంటే.. బహుశా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోనూ గెలుపొందేవారు. కానీ.. మిత్రపక్షాలతో సీట్లు పంచుకోకుండా ఒంటరిగా రంగంలోకి దిగడంతో ఓట్లు చీలాయి. ఇది వాస్తవం. ఎన్నికల ముందు సీట్ల పంపకాల విషయంపై మేము కాంగ్రెస్ పార్టీకి సూచనలు ఇచ్చాం. కానీ.. వాళ్లు పట్టించుకోలేదు. ఓట్లు చీలిపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఆ మూడు రాష్ట్రాల్లో ఓడిపోయారు" అని వివరించారు.

ఐడియాలజీతో పాటు సరైన వ్యూహం కూడా ఉండాలని మమతా బెనర్జీ సూచించారు. సీట్ల పంపకం కుదిరితే.. 2024లో జరిగే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాదని ఆమె అభిప్రాయపడ్డారు. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలలోపు ఇండియా కూటమిలోని పార్టీలన్ని కలిసి పని చేసి, తప్పులను సరిదిద్దుకుంటామని అన్నారు. ఈ ఎన్నికల్లో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకుంటామన్నారు. వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిలోని పార్టీలు కలిసికట్టుగా పని చేస్తేనే.. బీజేపీని ఓడించగలమని మమతా బెనర్జీ ఉద్ఘాటించారు.

ఇదిలావుండగా.. మధ్యప్రదేశ్‌లో అఖిలేష్ యాదవ్ పార్టీతో కలిసి రంగంలోకి దిగాలని కాంగ్రెస్ ప్రయత్నించింది. కానీ.. సీట్ల పంపకాలపై చర్చలు చేయకుండానే కాంగ్రెస్ రంగంలోకి దిగింది. అదే సమయంలో.. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీనియర్ నేత, ముఖ్యమంత్రి అభ్యర్థి కమల్ నాథ్ పొత్తు ప్రశ్నలకు బదులిస్తూ 'అఖిలేశ్ విఖిలేశ్‌లను పక్కన పెట్టేయండి" అంటూ వ్యాఖ్యలు చేశారు.

ఈ అవమానకరమైన పదాలే కాంగ్రెస్ ఓటమికి కారణమని, ఆ అప్రతిష్ట వ్యాఖ్యల వల్లే కాంగ్రెస్ ఓడిందని సమాజ్‌వాదీ పార్టీ అధికార ప్రతినిధి మనోజ్ యాదవ్ కాకా మండిపడ్డారు.

# మధ్యప్రదేశ్ ఫలితం అర్థం కావడం లేదు: కాంగ్రెస్

ఢిల్లీ: నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందించింది. ఒక్కో రాష్ట్రంలో ఎన్నిక ఒక్కో విధంగా ఉంటుందని పేర్కొంది. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ గెలిచినప్పుడు ప్రధాని మోదీ ఈ విధంగా స్పందించలేదు కదా అని ప్రశ్నించింది. అయినప్పటికీ... మూడు రాష్ట్రాల్లో పార్టీ వైఫల్యంపై ఆత్మపరిశీలన చేసుకుంటామని తెలిపింది. అయితే, మధ్యప్రదేశ్‌లో మాత్రం ఏం జరిగిందో అనే విషయం ఇప్పటికీ అంతుపట్టడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. గత 9 ఏళ్లుగా అలవాటుగా మారిన నెగెటివిటీని పక్కనబెట్టి ఓటమి నుంచి ప్రతిపక్షాలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలకు ఇలా స్పందించింది. 'ప్రతి ఎన్నిక విభిన్నమైనది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించినప్పుడు... ఇలా వ్యాఖ్యానించలేదు (మోదీని ఉద్దేశిస్తూ). తెలంగాణలో గెలిచినప్పుడు కూడా ఈ విధంగా మాట్లాడలేదు. అయినప్పటికీ... ఎన్నికల్లో గెలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నాం. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో ఏం జరిగిందో కచ్చితంగా ఆత్మపరిశీలన చేసుకుంటాం. నిజంగా చెప్పాలంటే. మధ్యప్రదేశ్‌లో ఏం జరిగిందో మేమింకా అర్థం చేసుకోలేక పోతున్నాం' అని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. తాజా ఫలితాలపై తప్పకుండా విశ్లేషించుకుంటామన్నారు.

మూడు రాష్ట్రాల్లో తాజా ఫలితాలు తమ అంచనాలకు దూరంగా ఉండటం, తమ పార్టీ పనితీరు నిరాశపరిచిన మాట వాస్తవమే అయినప్పటికీ ఓట్ల శాతంలో భాజపాకు ఎక్కువ దూరంలో లేమని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ (కమ్యూనికేషన్) జైరాం రమేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పునరుజ్జీవనం, ఆశకు ఇదో కారణమని అన్నారు. ఈ సందర్భంగా మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్, భాజపా సాధించిన ఓట్ల శాతాన్ని పోల్చి చూపించారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా 48.8శాతం ఓట్లు సాధించగా కాంగ్రెస్ 42.4శాతం వచ్చింది. మధ్యప్రదేశ్‌లో భాజపాకు 48.6శాతం రాగా, కాంగ్రెస్‌కు 40. 4శాతం, రాజస్థాన్‌లో భాజపా 41.7శాతం సాధించగా కాంగ్రెస్ 39.5శాతం సాధించిందని జైరాం రమేశ్ గుర్తుచేశారు.

# జర్మనీలో తీవ్రమైన మంచు తుఫాన్

## -700కి పైగా విమానాలు రద్దు -



జర్మనీ దక్షిణ ప్రాంతంలో తీవ్రమైన మంచు తుఫాన్ కారణంగా మ్యూనిచ్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 700పైగా విమానాలను రద్దు చేశారు. బస్సులు, రైలు సేవలు కూడా నిలిపివేసినట్లు మ్యూనిచ్ ప్రజా రవాణా సంస్థ తెలిపింది. నిత్యం రద్దీగా ఉండే జర్మనీలోని మ్యూనిక్ విమానాశ్రయం మంచులో కూరుకుపోయింది. భారీ మంచుతుపాను కారణంగా 760 విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఆదివారం ఉదయం ఎయిర్‌పోర్టును తెరిచినట్లు ప్రకటించినా.. ప్రజలు వాతావరణాన్ని గమనించి ప్రయాణాలు ప్రారంభించాలని విమానాశ్రయ వర్గాలు హెచ్చరించాయి. జ్యూరిక్ నుంచి బయలుదేరే విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దుబాయ్ పర్యావరణంపై జరుగుతున్న కాప్ సదస్సుకు ఉన్నతాధికారులతో బయలుదేరిన ఒక ప్రైవేటు జెట్ విమానం రన్‌వేపై మంచులో కూరుకుపోయింది. మ్యూనిక్ నగరంలోని బస్సులు, రైలు సర్వీసులు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. ఇక్కడి సెంట్రల్ రైల్వే స్టేషన్ను మూసివేసినట్లు జర్మనీ జాతీయ రైల్వే కంపెనీ వెల్లడించింది. ప్రధాన స్టేషనులో పెద్దసంఖ్యలో ప్రజలు చిక్కుకుపోయారు. సోమవారం వరకు రైలు సర్వీసులు కూడా తీవ్రస్థాయిలో ప్రభావితం కానున్నాయని అధికారులు తెలిపారు. స్థానిక రైల్వే ట్రాక్‌ను పరిశీలించడానికి హెలికాప్టర్లను రంగంలోకి దించారు. జర్మనీలోని బవారియా రాష్ట్రంలో చాలాచోట్ల చెట్లు కుంగిపోవడంతో వేల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. మంచు కారణంగా వివిధచోట్ల 350 ప్రమాదాలు చోటుచేసుకొని పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు,, భారీ హిమపాతం కారణంగా స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, చెక్ రిపబ్లిక్ దేశాల్లోనూ పలు విమానాశ్రయాల్లో సమస్యలు తలెత్తాయి. ఆస్ట్రియాలో కొన్నిచోట్ల ఒక్కరాత్రే దాదాపు 20 అంగుళాల మేర మంచు కురిసింది.

# 200 హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు



టెల్ అవీవ్ : హమాస్‌తో యుద్ధాన్ని పునఃప్రారంభించిన తర్వాత ఇజ్రాయెల్ దాడుల తీవ్రతను ఏ మాత్రం తగ్గించలేదు. నిన్న రాత్రి దాదాపు 200 హమాస్ లక్ష్యాలపై వైమానిక దళం బాంబింగ్ చేసింది. ఐడీఎఫ్ దళాలు చేపట్టిన భూతన ఆపరేషన్‌కు మద్దతుగా ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై ఐడీఎస్ స్పందిస్తూ... తమ నెగెవ్ బ్రిగేడ్ గాజాలోని పలు హమాస్ స్థావరాలను ధ్వంసం చేసిందని పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర గాజాలోని బెయిట్ హనౌన్‌లో ఉన్న ఓ పాఠశాలలో హమాస్ స్థావరాన్ని గుర్తించారు. దీనిని ఇజ్రాయెల్ దళాలపై దాడులకు వాడుతున్నట్లు చెప్పారు. ఆ స్కూల్ కాంప్లెక్స్‌లోనే దళాలు రెండు సొరంగాలకు చెందిన ద్వారాలను కనుగొన్నాయి. వీటిల్లో ఒక దానిలో ఇజ్రాయెల్ దళాల కోసం ఏర్పాటు చేసిన ట్రాప్‌ను గుర్తించి నిర్వీర్యం చేశారు . ఇదీ చదవండి: గాజాలో భూతల దాడుల్ని విస్తరించాం: ఐడీఎఫ్ క్షిపణులు, గన్స్‌తో సంచరిస్తున్న హమాస్ కార్లను తాము ప్రధానంగా లక్ష్యంగా చేసుకొన్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్ నౌకాదళం కూడా గాజా తీరంలో హమాస్ అబ్జర్వేషన్ పోస్టులే లక్ష్యంగా దాడులు చేసింది. హమాస్ చెరలో బందీ హత్య... బందీగా ఉన్న యోనాతన్ సమరానో అనే యువకుడిని హమాస్ హత్యచేసినట్లు ఇజ్రాయెల్ దళాలు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశాయి. అతడి మృతదేహం ఇప్పటికీ హమాస్ ఆధీనంలోనే ఉందని పేర్కొన్నాయి. అక్టోబర్ 1న నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ దాడి చేసిన సమయంలో ఇతడిని కిడ్నాప్ చేసింది. ఆ తర్వాత అతడు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తాను ఒక ఇంట్లో బందీగా ఉన్నానని పేర్కొన్నారు. అనంతరం అతడితో సంబంధాలు తెగిపోయాయి. కొన్నాళ్లకు అతడితో పాటు ఉన్న మిత్రుల మృతదేహాలు బయటపడ్డాయి. అతడిని కూడా హమాస్ కాల్చేసినట్లు తర్వాత తెలిసింది. యుద్ధం తర్వాత గాజా పరిస్థితిపై చర్చించేందుకు... యుద్ధం తర్వాత గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన ఓ బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆధ్వర్యంలోని బృందం ఇజ్రాయెల్‌లోని కీలక అధికారులు, వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనా అథారిటీ నేత మహమూద్ అబ్బాస్‌తో భేటీ కానున్నారు.

### భూతల దాడులను విస్తరించిన ఇజ్రాయెల్

టెల్ అవీవ్: ఇజ్రాయెల్-హమాస్ మధ్య సంధి ముగిసిన వెంటనే గాజాపై బాంబులతో విరుచుకుపడ్డ ఇజ్రాయెల్ దళాలు... ఇప్పుడు భూతల దాడులు మరింత విస్తరిస్తున్నట్లు వెల్లడించింది. "గాజాస్ట్రిప్ వ్యాప్తంగా హమాస్ స్థావరాలే లక్ష్యంగా మా దాడులను విస్తరిస్తున్నాం. మా భూభాగంపై ఎవరు దాడి చేసినా.. వారిపై తీవ్రంగా ప్రతిదాడి చేస్తాం. అదే మా విధానం' అని ఇజ్రాయెల్ సైన్యం ప్రతినిధి డానియల్ హగారి తెలిపారు. గాజాలోని పలు ఆస్పత్రులతో పాటు కిండర్‌గార్డెన్, స్కూల్స్, ప్రార్థనా మందిరాలను హమాస్ మిలిటెంట్లు తమ స్థావరాలుగా చేసుకున్నారు. ఇలాంటి వందలాది స్థావరాలను ఇజ్రాయెల్ బయటపెట్టింది. దీని గురించి హగారి మాట్లాడుతూ.. గాజాలోని ప్రజలను ఇజ్రాయెల్‌పై కుట్రకు ఎలా వాడుకున్నారో తెలిపే ఎన్నో సాక్ష్యాలు తాము బయటపెట్టినట్లు తెలిపారు. శని, ఆదివారాల్లో ఇజ్రాయెల్ గాజాలోని జబాలియా ప్రాంతంపై దాడులకు పాల్పడింది. పాలస్తీనాకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త సుఫ్యాన్ తయెహ్‌ను ఐడీఎఫ్ హతమార్చినట్లు పాలస్తీనా ఉన్నత విద్యాశాఖ వెల్లడించింది. మరోవైపు జబాలియా పరిసర ప్రాంతాల్లో దాడులకు సంబంధించి అక్కడి ప్రజలకు ఐడీఎఫ్ సూచనలు చేసింది. ఏ క్షణంలోనైనా ప్రజలు ఇళ్లను ఖాళీ చేయాల్సి రావొచ్చని... సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది.



## ఇండోనేషియాలో పేలిన అగ్ని పర్వతం

# 11 మంది మృతి

### 12 మంది ఆచూకీ గల్లంతు

జకార్తా: ఇండోనేషియా (1940812) లోని పశ్చిమ ప్రాంతంలో ఓ అగ్ని పర్వతం బద్దలైంది. ఈ ఘటనలో 11 మంది పర్వతారోహకులు మృతి చెందారు. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. ఆదివారం సుమత్రా దీవిలో మౌంట్ మరపిలో ఉన్న అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడంతో... బూడిద ఆకాశంలో మూడు వేల మీటర్ల ఎత్తుకు వ్యాపించింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.

"అగ్ని పర్వతం విస్ఫోటనం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో మొత్తం 15 మంది పర్వతారోహకులు ఉన్నట్లు మా వద్ద సమాచారం ఉంది. వారిలో 49 మందిని కాపాడాం. 11 మంది మరణించారు. మరో 12 మంది ఆచూకీ తెలియాల్సివుంది. కాపాడిన వారిలో కొందరు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. గల్లంతైన వారి ఆచూకీ కనుగొనేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి" అని పడాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధిపతి అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఇండోనేషియాలోని మౌంట్ మరపి ప్రాంతంలో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. వారాంతం కావడంతో పర్వతారోహకులు ట్రెక్కింగ్ చేసే సమయంలో అగ్ని పర్వతం ఒక్కసారిగా విస్ఫోటనం చెందడంతో ప్రాణ నష్టం జరిగిందని అధికారులు తెలిపారు.

# మాల్దీవుల నుంచి దళాలను ఉపసంహరించుకోనున్న భారత్

మాలే: ద్వీప దేశమైన మాల్దీవుల్లో మోహరించిన దళాలను వెనక్కి తీసుకునేందుకు భారత్ అంగీకరించినట్లు ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ మయిజ్జు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాకు తెలియజేశారు. దుబాయ్ వేదికగా పర్యావరణ సదస్సు కాప్-28 సమావేశాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా భారత్ ప్రధాని మోదీ, మయిజ్జు సమాపేం అయ్యారు. దీనిలో అభివృద్ధి, ఆర్థిక తదితర అంశాలపై చర్చలు జరిపారు. "సదస్సులో భాగంగా ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలపై చర్చలు జరిపాం.

అయితే, మా దేశులో ఉన్న భారత దళాలను వెనక్కి తీసుకోవాలని మరోసారి కోరాం. దీనికి... దిల్లీ ప్రభుత్వం అంగీకరించింది. అంతేకాకుండా అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించాం" అని మయిజ్జు పేర్కొన్నారు. ఇదీ చదవండి: గాజాలో భూతల దాడుల్ని విస్తరించాం: ఐడీఎఫ్ కాగా... ప్రధాని మోదీ మాల్దీవులు అధ్యక్షుడితో జరిపిన చర్చలను ఎక్స్ (ట్విటర్) వేదికగా తెలిపారు. "అధ్యక్షుడు మయిజ్జుతో సమావేశం సందర్భంగా అభివృద్ధి సహకారం, ఆర్థిక సంబంధాలతో పాటు భారత్- మాల్దీవుల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించాం" అని తెలిపారు. ఇదిలా ఉండగా... భారత్‌కు చెందిన దాదాపు 70 మందితో కూడిన సైన్యం ప్రస్తుతం మాల్దీవుల్లో ఉంటోంది. భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. తాను అధికారంలోకి వస్తే భారత్ బలగాలను వెనక్కి పంపిస్తానని మయిజ్జు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే మాల్దీవులకు అధ్యక్షుడిగా మయిజ్జు ప్రమాణం చేసిన ఒక రోజు వ్యవధిలోనే తమ దేశం నుంచి భారత ఎ దళాలను వెళ్లిపోవాలని... తాము పూర్తి స్వతంత్రంగా ఉండాలని భావిస్తున్నట్లు తెలిపారు.

# దక్షిణ చైనా సముద్రంలోకి అక్రమంగా అమెరికా యుద్ధ నౌక

బీజింగ్: వివాదాస్పద దక్షిణ చైనా సముద్రం అటోల్ సెకండ్ థామస్ షోల్ ప్రక్కనే ఉన్న జలాల్లోకి అమెరికా యుద్ధ నౌక అక్రమంగా ప్రవేశించిందని చైనా సైన్యం సోమవారం తెలిపింది. "ప్రాంతీయ శాంతి, స్థిరత్వాన్ని అమెరికా తీవ్రంగా దెబ్బతీసింది" అని చైనా యొక్క సదరన్ థియేటర్ ఆఫ్ ఆపరేషన్స్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికా ఉద్దేశపూర్వకంగా దక్షిణ చైనా సముద్రానికి అంతరాయం కలిగించిందని, చైనా సార్వభౌమాధికారాన్ని తీవ్రంగా ఉల్లంఘించిందని కూడా ప్రతినిధి అన్నారు. దక్షిణ చైనా సముద్రంలో ప్రాదేశిక జలాలపై చైనా తన పొరుగు దేశాలతో వివాదంలో ఉంది. ఇటీవలి నెలల్లో ఇది ఫిలిప్పీన్ నౌకలతో అనేక సార్లు ఘర్షణ పడింది. వివాదాస్పద ప్రాంతాలలో అమెరికా నౌకలు పెట్రోలింగ్ చేయడంపై నిరసన వ్యక్తం చేసింది. అమెరికా నౌకను అనుసరించడానికి మరియు పర్యవేక్షించడానికి చైనీస్ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సముద్ర దళాలను ఏర్పాటు చేసిందని మరియు "థియేటర్‌లోని దాని దళాలు జాతీయ సార్వభౌమత్వాన్ని దృఢంగా రక్షించడానికి అన్ని సమయాల్లో అధిక అప్రమత్తంగా ఉంటాయని" ప్రతినిధి చెప్పారు. ఆదివారం, ఫిలిప్పీన్ కోస్ట్ గార్డ్ దేశం యొక్క ప్రత్యేక ఆర్థిక జోన్‌లోని ఒక రీఫ్ వద్ద నౌకల సంఖ్య "ఆందోళనకరమైన" పెరుగుదలను పర్యవేక్షించిన చైనీస్ సముద్రపు మిలీషియా దక్షిణ చైనా సముద్రంలో దాని రెండు నౌకలను మోహరించింది.

# ఏపీ ప్రజలారా ! ఓటు మన హక్కు

## 9-12-2023 లోపు దరఖాస్తు చేసుకోండి



### ఎవరు చేసుకోవాలి?

2024 జనవరి 1 లేదా ఏప్రిల్ 1 లేదా అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వాళ్ళు అర్హులు (లేదా) మార్పులు చేర్పులు చేయవలసిన వారు.

### ఎలాంటి ఫారం వాడాలి?

ఫారం-6 : కొత్త ఓటరు నమోదు

ఫారం-6 A : భారత పాస్ పోర్ట్ ఉన్న విదేశాల్లో ఉన్న వారికి

ఫారం-7 : ఓటు తొలగించటానికి, లేదా అభ్యంతరం తెలపటానికి

ఫారం-8 : మీ కుటుంబ సభ్యుల ఓట్లు వేరే పోలింగ్ బూత్‌ల పరిధిలో నమోదైతే

Note : మీ పాస్ పోర్టు ఫోటో, వయసు ధ్రువపత్రం, నివాస/చిరునామా ధ్రువపత్రాలు, మొబైల్ ఫోన్ దగ్గర పెట్టుకోండి ఎలా నమోదు చేసుకోవాలి ?

ఆఫ్‌లైన్‌లో : ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, బూత్ లెవెల్ ఆఫీసర్ వద్ద

ఆన్లైన్ లో :

* www.voters.eci.gov.in లేదా www.ceoandhra.nic.in వెబ్ సైట్ కు వెళ్ళండి
* సంబంధిత ఫారం సెలెక్ట్ చేసుకోండి
* ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేసి సబ్‌మిట్ బటన్ క్లిక్ చేయండి
* అప్లికేషన్ నంబర్‌ను పదిల పరుచుకొండి

**గుర్తుంచుకోండి... ఓటరు నమోదుకు ఆఖరు తేదీ డిసెంబర్ 9, 2023**

ఓటు విషయంలో మీ సందేహాలకు టీడీపీ సాయం కావాలా? అయితే

**89191 96329**

నెంబరుకు కేవలం వాట్సాప్ సందేశం పంపండి